తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | మంగళవారం-29- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 63 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in


# బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి



- రాష్ట్రపతిని కలవనున్న రాష్ట్ర ప్రతినిధి బృందం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కోసం రాష్ట్రపతిని కోరనున్న రాష్ట్ర ప్రతినిధి బృందం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**
వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన రెండు బిల్లులకు వెంటనే చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్రపతి వద్ద విజ్ఞప్తి చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆగస్టు 5, 6, 7 తేదీల్లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు ఢిల్లీకి వెళ్లనున్నారు.
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

మిగతా 2లో

# ఆ నిధులు పక్కదారి పట్టించారు..

- గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించింది
- ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలి
- ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవు
- కేసీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్



**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**
గిరిజన సంక్షేమం విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను సరి దిద్దుతున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిం దని ధ్వజమెత్తారు. ఆదివాసి గిరిజన ప్రాం తాలకు రోడ్లు, బ్రిడ్జిలు అవసరమని.. కానీ గతంలో నిధులు పక్కదారి పట్టించడంతో గర్భిణుల ప్రసవవేదన వంటి వార్తలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. హైద రాబాద్‌లో సోమవారం) మంత్రి సీతక్క మీడియాతో మాట్లా డారు. ఏ ప్రభుత్వమైనా నిధులను పక్కదారి పట్టిం చవద్దని మంత్రి సీతక్క సూచించారు.

మిగతా 2లో

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు రూ.2 లక్షల రుణం



- డ్వాక్రా సంఘాల సభ్యులకు రుణ సదుపాయం
- ఇప్పటికే కొన్ని జిల్లాల్లో మంజూరైన రుణాలు
- నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇళ్ల మంజూరు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 'ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం' లబ్ధిదారులకు మరో శుభవార్త.. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైతే రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణం ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. నిరుపేదలకు గూడు కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న ఈ పథకంలో లబ్ధిదారులు ఇబ్బంది పడకుండా

మిగతా 2లో

# రూ.5 కోట్ల విలువైన గంజాయి సీజ్


## ముగ్గురు అరెస్ట్, ఇద్దరు పరారీ

### ఒడిశా, ఏపీ నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తుండగా.. గంజాయి సీజ్

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
పోలీసులు ఎంతలా అరికట్టాలని చూస్తున్నప్పటికీ నగరంలో డ్రగ్స్, గంజాయి పట్టుబడుతూనే ఉంది. మరోసారి పోలీసుల తనిఖీల్లో రూ.5 కోట్ల విలువైన గంజాయి పట్టుబడిర ది. హైదరాబాద్‌లోని బాటసింగారం లో భారీగా గంజాయి పట్టుకున్నారు. ఒడిశా, ఏపీ నుంచి మహారాష్ట్రకు గంజాయి తరలిస్తుండగా రూ.5 కోట్ల విలువైన గంజాయి సీజ్ చేశారు

మిగతా 2లో





# శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న వరద

- 3 గేట్లు 10 అడుగుల ఎత్తులో తెరిచి దిగువకు నీటిని విడుదల

**శ్రీశైలం, తెలంగాణ ముచ్చట్లు:**
శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతు న్నది. దీంతో అధికారులు 3 గేట్లను 10 అడుగుల ఎత్తులో తెరిచి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్‌లోకి ఇన్ ఫ్లో 1,69,044 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 1,47,195 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను ప్రస్తుతం 882.50 అడుగులు గా ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ 215.7080 టీఎంసీలకు గాను ప్రస్తుతం 202.0439 టీఎంసీలుగా ఉంది.

మిగతా 2లో

# ఫిడే చెస్ కప్ విజేత దివ్య దేశ్‌ముఖ్‌కు సీఎం అభినందనలు

## హంపితో కలిసి చరిత్ర సృష్టించిన దివ్య

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
అంతర్జాతీయ చెస్ ఫెడరేషన్ మహిళల ప్రపంచ కప్ ఫైనల్లో విజయం సాధించి అరుదైన ఘనతను సాధించిన గ్రాం డ్‌మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్‌ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఫైనల్లో మరో భారత గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపితో పోటీ పడిన దివ్య దేశానికే గర్వకారణంగా నిలిచిందని పేర్కొన్నారు.

2లో





# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్

- సిట్ విచారణకు ప్రవీణ్ కుమార్ హాజరు
- బీఆర్ఎస్‌పై ఆరోపణల నుంచి యూటర్న్
- కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు, కొత్త ఫిర్యాదు

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:**
ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కు మాజీ పోలీస్ ఉన్నతాధికారి, బీఆర్ఎస్ కీలక నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సోమవారం హాజరయ్యారు. విచారణకు హాజరై వాంగ్మూలం ఇవ్వాలని ప్రవీణ్ కుమార్‌కి సిట్ అధికా రులు రెండు సార్లు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. తన ఫోన్ బీఆర్ఎస్ ప్రభు త్వం హ్యాక్ చేస్తోందని, ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడుతోందని గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో ప్రవీణ్ కుమార్ ఈసీ, డీజీపీకి ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు ఆధారంగానే సిట్ అధికారులు విచారణకు పిలిపించారు. ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు.

మిగతా 3లో




# హైదరాబాద్ - విజయవాడ ప్రయాణికులకు శుభవార్త

- ఆయా బస్సుల్లో ఛార్జీలను తగ్గిస్తున్నట్లు ప్రకటించిన టీజీఎస్ఆర్టీసీ
- 16 శాతం నుంచి 30 శాతం వరకు ధరల తగ్గింపు
- గరుడ ప్లస్ బస్సుల్లో అత్యధికంగా 30 శాతం తగ్గింపు
- రాజధాని, లహరి ఏసీ బస్సుల్లో 16 శాతం మేర తగ్గింపు

2లో



# హైదరాబాద్‌లో చిరుత సంచారం

- గోల్కొండలోని ఇబ్రహీంబాగ్ మిలిటరీ ప్రాంతంలో చిరుత
- రోడ్డు దాటుతున్న దృశ్యాలు కెమెరాలో నిక్షిప్తం
- బోన్లకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతున్న చిరుత

3లో

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# బీసీల రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి



(మొదటి పేజీ తరువాయి)

గత మార్చిలో శాసనసభ ఆమోదించిన రెండు బిల్లులను గవర్నర్ ద్వారా రాష్ట్రపతికి పంపిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఆ బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండిం లో ఉన్నాయి. మరోవైపు రాష్ట్ర హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సిన గడువును సూచించడంతో, చట్టబద్ధత కోసం రాష్ట్రపతిని నేరుగా కలవాలనే ఆలోచనపై మంత్రిమండలి ఏకాభిప్రాయానికి వచ్చింది.

ఈ సమావేశం అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి జరిపిన మీడియా సమావేశంలో మంత్రిమండలి నిర్ణయాలను వెల్లడించారు. బీసీల హక్కుల సాధనలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అన్ని రాజకీయ పార్టీలూ ఈ విషయంలో సహకరించాలని మంత్రివర్గం విజ్ఞప్తి చేసింది.

# ఆ నిధులు పక్కదారి పట్టించారు..

(మొదటి పేజీ తరువాయి)



ఎస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు చేయాలని కోరారు. కేటాయించిన నిధులను అదే అసెంబ్లీ నియోజకవర్గంలో, అదే జిల్లాలో సర్దుబాటు చేయాలి.. తప్ప మైదాన ప్రాంతాలకు తరలించవద్దని ఆకాంక్షించారు. సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టిస్తే ఏజెన్సీ ఏరియా వెనకబాటులోనే మగ్గిపోతుందని తెలిపారు మంత్రి సీతక్క. అందుకే ఎస్టీలకు కేటాయించిన ప్రతి పైసా వారికి ఖర్చు చేయాలని సూచించారు. ఎస్టీల్లో ఎక్కువమందికి ఉండటానికి ఇండ్లు లేవని తెలిపారు. కాబట్టి ఎస్టీల ఇండ్ల నిర్మాణం కోసం బడ్జెట్ నిధులను పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామని అన్నారు. ఎస్టీలకు ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కనీస స్థల అర్హతను సడలించాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు రూ.2 లక్షల రుణం

(మొదటి పేజీ తరువాయి)



ఈ రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపింది. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో లబ్ధిదారులకు రుణం మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద ప్రభుత్వం తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4,16,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. లబ్ధిదారులకు అందించాల్సిన రూ.5 లక్షలను విడతల వారీగా విడుదల చేస్తోంది. పునాది వరకు నిర్మిస్తేనే తొలి విడత సాయంగా రూ.లక్ష జమ చేస్తోంది. అయితే, ఈ పథకానికి ఎంపికైనప్పటికీ పునాది నిర్మించుకునేందుకు ఆర్థిక వెసులుబాటు లేని కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో అలాంటి కుటుంబాలకు చెందిన మహిళలు స్వయం సహాయక గ్రూపుల్లో సభ్యులుగా ఉంటే రుణం అందజేస్తోంది.

# రూ.5 కోట్ల విలువైన గంజాయి సీజ్


(మొదటి పేజీ తరువాయి)



పోలీసులు. 934 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుంది ఈగల్ టీమ్. వాహనంలో పండ్ల బాక్స్‌ల మధ్యలో గంజాయిని తరలిస్తూ దొరికిపోయారు. ఈ ఘటనలో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇద్దరు నిందితులు పరారయ్యారు. పారిపోయిన నిందితుల కోసం పోలీసులు వేటాడుతున్నారు. ఓపక్క డ్రగ్స్, మరోవైపు గంజాయి. కొత్త మత్తు కోసం కొందరు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, బడాబాబులు వెంపర్లాడుతుంటే.. ఏదో మార్గాల్లో అవి మహా నగరానికి చేరిపోతున్నాయి. దీంతో ఉక్కుపాదం మోపుతున్న పోలీసులు ఎప్పటికప్పుడు డ్రగ్స్, గాంజా ఆటకట్టిస్తున్నారు. గంజాయ్, డ్రక్స్‌ను అరికట్టేందుకు డెకాయ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుకున్నా ఆ మూలాలు ఏపీ, ఒడిశా వైపే చూపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గంజాయి సాగును నిర్మూలించడానికి కఠిన చర్యలు చేపట్టింది. ఈ చర్యలు చాలావరకు ఫలించాయనుకుంటున్న తరుణంలో చాపకింద నీరులా గంజాయి సాగు విస్తరిస్తుండటాన్ని పోలీసులు గుర్తించారు. గంజాయి సాగువుతన్న ప్రాంతాలైన పాడేరు, పెదబయలు, ముంజంగిపుట్టు సహా మరికొన్ని మండలాలపై నిఘా పెంచారు. ఇతర రాష్ట్రాల నుంచి మన్యం మీదుగా రవాణా జరుగుతుండడంపై అధికారుల దృష్టిపెట్టారు. ఆంధ్రా ఒరిస్సా సరిహద్దుల వెంట 26 చెక్ పోస్టులు నిర్వహిస్తున్నారు. సీసీ టీవీల ద్వారా గంజాయి రవాణాదారులను గుర్తించి చర్యలు చేపడుతున్నారు. గత ఏడాది ఏర్పాటైన ఈగల్ వ్యవస్థ క్రియాశీలంగా పనిచేస్తోంది.

# శ్రీశైలం జలాశయానికి పెరుగుతున్న వరద

(మొదటి పేజీ తరువాయి)



కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. మరోవైపు ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండాలా మారింది. శ్రీశైల ప్రాజెక్టు నుంచి 93,127 క్యూసెక్కుల వరద సాగర్‌కు వచ్చి చేరుతున్నది. ఇప్పటికే పూర్తి స్థాయి నీటిమట్టానికి చేరుకోవడంతోపాటు ఎగువ నుంచి పెద్ద ఎత్తున వరద వస్తుండటంతో క్రస్టు గేట్లను ఎత్తేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మంగళవారం ప్రాజెక్టు రెండు గేట్లను ఎత్తే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కాగా, సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 583.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టులో గరిష్ఠంగా 312.05 టీఎంసీల నీటిని నిల్వ చేయవచ్చు. ఇప్పుడు 293.97 టీఎంసీల నీరు ఉన్నది. మరో 18 టీఎంసీల నీరు వస్తే నాగార్జున సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యానికి చేరుతుంది.

# నెలరోజులైనా ‘సిగాచి’ బాధితులకు అందని పరిహారం

- అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి
- బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు
- 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది
- ప్రభుత్వాన్ని నిలదీసిన మాజీ మంత్రి హరీశ్‌రావు



**సంగారెడ్డి ,తెలంగాణ ముచ్చట్లు:** సిగాచీ పరిశ్రమలో పేలుళ్లు సంభవించి 54 మంది మరణించారని, ఈ దుర్ఘటన జరిగి నెలరోజులైనా బాధిత కుటుంబాలకు పరిహారం అందలేదని బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆవేదన వ్యక్తంచేశారు. సోమవారం బాధిత కుటుంబాలతో కలిసి ఆయన సంగారెడ్డి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్కడ అడిషనల్ కలెక్టర్‌ను కలిసి.. బాధిత కుటుంబాలకు మృతదేహాలను అందించడంలో, పరిహారం అందించడంలో ప్రభుత్వ వైఫల్యంపై నిలదీశారు.

ఆ తర్వాత హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ‘సిగాచి ఘటన జరిగి నెల రోజులు కావొస్తున్నది. బాధిత కుటుంబాలు కన్నీళ్ల మధ్య నెలమాసికాలు చేసుకుంటున్నారు. ఘటన జరిగినప్పుడు సీఎం వచ్చి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఇప్పటికి నెల రోజులు అయ్యింది. ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా అందలేదు. అంతిమ కార్యక్రమాలు జరిపేందుకు శవాలు కూడా ఇవ్వని దుస్థితి ఉంది. బూడిదను తీసుకువెళ్లి గోదావరిలో కలుపుకున్నమని బాధితులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఉమ్మడి ఏపీలో, మన రాష్ట్రంలో ఇంత దారుణమైన ప్రమాద ఘటన ఎన్నడూ జరగలేదు. 54 మంది చనిపోతే ప్రభుత్వ స్పందన అత్యంత దయనీయంగా ఉంది. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం. ఎక్స్ గ్రేషియా, డెత్ సర్టిఫికెట్ ఎప్పుడు ఇస్తారని అడిగితే.. ఎస్ఎల్బీసీ ఘటనలో శవాలు కూడా దొరకలేదు, మీకు బూడిదైనా దొరికిందని అత్యంత అమానవీయంగా మాట్లాడుతున్నారని బాధితులు చెబుతున్నారు. ఏపీ, బీహార్, జార?ండ్, యూపీ నుంచి వచ్చి ఉండాలంటే 20 నుంచి 30 వేలు ఖర్చవుతుందని బాధితుల కుటుంబసభ్యులు బాధపడుతున్నారు.

సీఎం కోటి ఇస్తామన్నరు, ఎప్పుడు ఇస్తారు, ఎవరు ఇస్తారని అడిగితే ఎవరూ చెప్పడం లేదని బాధిత కుటుంబీకులు అంటున్నారు. చాలామంది ఆసుపత్రుల్లో వైద్యం పొందుతున్నారు. తీవ్రంగా గాయపడ్డవారికి సీఎం పది లక్షల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ రూ.50 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 లక్షలు ఇచ్చి, నెలనెలా వేతనం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం’ అన్నారు. ‘బాధితులకు పరిహారం ఇవ్వాలని సైంటిస్ట్ ఫర్ పీపుల్ స్వచ్ఛంధ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. నెల గడిచినా ఎంతమంది చనిపోయారు, ఎంతమంది క్షతగాత్రులు అనే విషయాన్ని అధికారికంగా వెల్లడిరచలేదు. చనిపోయినవారి పేర్లు, ఎవరెవరికి ఎంత ఇచ్చారు, క్షతగాత్రులకు ఎంత ఇచ్చారు అనేది ఈ ప్రభుత్వం ఎందుకు దాచి పెడుతున్నది..? ఇప్పటివరకు నష్టపరిహారం వివరాలు వెల్లడిరచకుండా ఎందుకు గోప్యంగా ఉంచారో సమాధానం చెప్పాలి. చనిపోయిన జగన్మోహన్ కొడుకు యశ్వంత్ ఇచ్చిన ఫిర్యాదులో.. సిగాచి కంపెనీలో పాత మిషన్ వల్ల ప్రమాదం జరిగే అవకాశం ఉందని అనేకసార్లు కార్మికులు చెప్పినా, కంపెనీ పట్టించుకోలేదని పేర్కొన్నారు. అంటే యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా ఉంది. ఎందుకు యాజమాన్యం మీద కేసు పెట్టలేదు. ఫిర్యాదులో స్పష్టంగా ఉంది. ఎఫ్ఐఆర్ కూడా అయ్యింది. ఎందుకు యాజమాన్యాన్ని కాపాడుతున్నవు రేవంత్ రెడ్డి..? ఎందుకు యాజమాన్యంతో కుమ్మక్కు అయ్యావు..? కంపెనీతో ఉన్న లాలూచి ఏమిటి? బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. శవాలు ఇవ్వకుండా 8 మంది మిస్సింగ్ అంటూ ఎందుకు వేధిస్తున్నారు. వెంటనే డెత్ సర్టిఫికెట్ ఇచ్చి, ఆ కుటుంబాలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలి’ అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ‘మేం అందరం డిమాండ్ చేస్తే తెల్లారి మెల్లగ సీఎం వచ్చి, మీడియా ముందు ఫోజులు కొట్టిండు.

కంపెనీని తిట్టినట్లు బిల్డప్ ఇచ్చి పోయిండు. కోటి ఎవరు ఇస్తారు..? ప్రభుత్వమా, కంపెనీనా..? అని మీడియా అడిగితే ఎవరు ఇస్తే ఏందని ఆ రోజు సీఎం దబాయించిండు. కంపెనీ కూడా 15 రోజుల్లో పరిహారం ఇస్తామని పత్రికా ప్రకటన ఇచ్చింది. ఇప్పటికీ దిక్కులేదు. ఏపీలో 2024 ఆగస్టు 20న అనకాపల్లిలో ఓ కంపెనీలో ప్రమాదం జరిగి 17 మంది మరణించారు. పలువురికి గాయాలయ్యాయి. వారికి మూడు రోజుల్లో పరిహారం అందించారు. మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు, తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు పరిహారం ఇచ్చారు. అక్కడ మూడు రోజుల్లో ఇస్తే, ఇక్కడ నెల రోజులు గడిచింది. అయినా ఎందుకు ఇవ్వడం లేదు. ఇచ్చిన హామీ మేరకు మరణించిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడితే రూ.50 లక్షలు. తక్కువగా గాయపడితే రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

అసలు ఎవరు ఇస్తరు, ఎక్కడ ఇస్తరు..? నువ్వు పట్టించుకోవు. కంపెనీ పట్టించుకోదు. కరోనా సమయంలో కేసీఆర్ వలస కార్మికులను పట్టించుకున్నరు. సీఎస్‌కు బాధ్యతలు అప్పగించి కార్మికులను జార?ండ్, యూపీ, బీహార్ లాంటి వారి సొంత రాష్ట్రాలకు రైళ్లలో పంపించారు. వలస కార్మికులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు అని వారికి ఎంతో గౌరవం ఇచ్చాడు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం మృతదేహాలను నూనె డబ్బాల్లో ప్యాక్ చేసి ఇచ్చిండు. ఇది రేవంత్ రెడ్డి, ఈ కాంగ్రెస్ దుర్మార్గ, అమానవీయ చరిత్ర. వలస కార్మికుల డెడ్ బాడీలను అగౌరవపరిచావు. ఇంత దారుణం ఎందుకు రేవంత్ రెడ్డి’ అని మాజీ మంత్రి ప్రశ్నించారు.

# ఫిడే చెస్ కప్ విజేత దివ్య దేశ్‌ముఖ్‌కు సీఎం అభినందనలు

(మొదటి పేజీ తరువాయి)


ఫిడే ప్రపంచ కప్ సెమీఫైనల్ దశలోనే ప్రపంచ స్థాయి దిగ్గజ క్రీడాకారిణులతో పోటీ పడిన దివ్య, హంపి లు ఫైనల్‌కి చేరడం భారత చెస్ చరిత్రలో ఓ మైలురాయిగా నిలిచిందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇప్పటివరకు ఏ భారత మహిళా చెస్ క్రీడాకారిణి సెమీస్ దశ దాటి ఫైనల్‌కి చేరలేదు. అలాంటిది ఏకంగా ఇద్దరు భారత మహిళలు ఫైనల్‌కి చేరడం చారిత్రాత్మకమని తెలిపారు.

ఈ విజయాలు దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయ స్థాయిలో మరింత పెంచాయన్నారు. మహిళలకు సరైన అవకాశాలు లభిస్తే వారు ఏవైనా సాధించగలరన్నందుకు దివ్య, హంపి లు గొప్ప ఉదాహరణలని కొనియాడారు. భవిష్యత్తులో వీరిద్దరూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.





# హైదరాబాద్‌లో చిరుత సంచారం



**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:** హైదరాబాద్‌లో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. గోల్కొండలోని ఇబ్రహీంబాగ్ మిలిటరీ ప్రాంతంలో చిరుతపులి రోడ్డు దాటుతున్న దృశ్యాలు సీసీ కెమెరాకు చిక్కాయి. తారామతి వెనుక భాగం నుంచి మూసీ నది వైపు చిరుత వెళ్లినట్లు గుర్తించారు. ఈ విషయంపై అటవీశాఖ అధికారులు గోల్కొండ పోలీసులకు సమాచారం అందించారు. గత కొన్ని రోజులుగా మంచిరేవుల, నార్సింగి ప్రాంతాల్లో చిరుత సంచరిస్తున్నట్లు సమాచారం. గ్రేహౌండ్స్ ప్రాంతంలో అధికారులు నాలుగు బోన్లు, ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. అయితే, ఆ చిరుతపులి బోన్లకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతోంది. ప్రస్తుతం ఇబ్రహీంబాగ్ ప్రాంతంలో సంచరిస్తూ సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తమైంది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్

(మొదటి పేజీ తరువాయి)

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ స్టేట్‌మెంట్ ఆసక్తికరంగా మారింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా లేదా అనుకూలంగా ప్రవీణ్ కుమార్ వాంగ్మూలం ఇచ్చాడా అనేది చర్చనీయాంశంగా మారింది.

**ప్రవీణ్ కుమార్ యూటర్న్..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రవీణ్ కుమార్ యూటర్న్ తీసుకున్నారు. గతంలో బీఆర్ఎస్ ఫోన్ ట్యాపింగ్ చేస్తోందని, కేసీఆర్ తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నాడని ఫిర్యాదు చేశారు. ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుపై పంజాగుట్టలో ఎఫ్ఐఆర్ నమోదైంది. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌పై ప్రవీణ్ కుమార్ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు సిట్ అధికారులు. యాపిల్ మొబైల్‌కి అలర్ట్ మెసేజ్ రావడంతో గతంలో ఫిర్యాదు చేశానని తెలిపారు ప్రవీణ్ కుమార్. అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు ప్రవీణ్ కుమార్. ఫోన్ ట్యాపింగ్‌ను బీఆర్ఎస్ రాజకీయంగా వాడుకోలేదని ఇప్పుడు మాట మార్చారు ప్రవీణ్ కుమార్. బీఆర్ఎస్‌కి అనుకూలంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అప్పటి ఫిర్యాదుపై వాంగ్మూలం ఇవ్వమంటే, సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, తన ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు సిట్‌కి ఫిర్యాదు చేశారు. డార్క్ వెబ్‌సైట్‌లో టూల్స్ ఉపయోగించి ప్రైవేటు వ్యక్తులతో ఫోన్ ట్యాపింగ్ చేయిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌ను పావుగా వాడుకుంటోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు.



# హైదరాబాద్ - విజయవాడ ప్రయాణికులకు శుభవార్త

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు:

హైదరాబాద్ విజయవాడ మార్గంలో ప్రయాణించే వారి కోసం తెలంగాణ ఆర్టీసీ శుభవార్తను ప్రకటించింది. ఈ మార్గంలోని బస్సుల్లో ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని 'ఎక్స్' వేదికగా వెల్లడిరచింది. ఛార్జీలను 16 శాతం నుండి గరిష్ఠంగా 30 శాతం వరకు తగ్గిస్తున్నట్లు తెలిపింది. ఈ రాయితీలు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ బుకింగ్‌లకు వర్తిస్తాయని పేర్కొంది. 'హైదరాబాద్‌విజయవాడ మార్గంలో టిక్కెట్లపై భారీ తగ్గింపు' అంటూ ఒక ప్రకటనను విడుదల చేసింది. గరుడ ప్లస్ బస్సుల్లో టిక్కెట్ ధరపై 30 శాతం, ఈగరుడ బస్సుల్లో 26 శాతం ప్రత్యేక తగ్గింపును అందిస్తున్నట్లు తెలిపింది. సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీ బస్సుల్లో టిక్కెట్లపై 20 శాతం, రాజధాని, లహరి ఏసీ బస్సుల్లో 16 శాతం వరకు తగ్గింపు ఉంటుందని వెల్లడిరచింది.





# మారుతి నగర్ సీసీ రోడ్డు పనులను ప్రారంభోత్సవం

- శ్రీ మహంకాళి, నల్ల పోచమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మౌలాలి, తెలంగాణ ముచ్చట్లు:

రూ. ఒక కోటి పదిహేను లక్షల (రూ.1.15 కోట్లు) వ్యయంతో మారుతి నగర్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి .మౌలాలి డివిజన్ లో రూ. ఒక కోటి పదిహేను లక్షల (రూ.1.15 కోట్లు) వ్యయంతో మారుతి నగర్ ఎస్ ఎల్ వి బేకరి నుండి భరత్ నగర్ జంక్షన్ వరకు సి . సి.రోడ్ అభివృద్ధి పనులకు స్థానిక కాలనీల వాసులు, నాయకులతో కలిసి ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , మారుతీ నగర్ మెయిన్ రోడ్డు గుండా ఆర్టీసీ బస్సు వెళ్లాలన్నా, ఇతర వాహనాలపై వెళ్లాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చేది ఈ రోడ్డును వెయ్యాలని జిహెచ్ఎంసి ఉన్నతాధికారులను పలుమార్లు కలిసి మంజూరు చేయించి త్వరలోనే రోడ్లు వేసి ప్రజలకు అందుబాటులోకి తీస్తామని తెలిపారు.

భారత్ నగర్ లోని శ్రీ మహంకాళి, నల్ల పోచమ్మ దేవాలయం లో బోనాల పండుగ జాతర రంగము సందర్భంగా ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి సర్కిల్ జిహెచ్ఎంసి ఏ .ఈ మధురిమ, బిఆర్ఎస్ నాయకులు అమీనుద్దీన్, జేఏసి వెంకన్న , మురుగేష్, మేకల రాము యాదవ్, భాగ్యానంద్ సత్యనారాయణ ఉస్మాన్, వంశీ ముదిరాజ్ , ఆదినారాయణ, మహేష్, నవాబ్, మారుతి ప్రసాద్ , హబీబ్, నర్సింగరావు, స్వామి, హరీష్‌రెడ్డి, స్థానిక కాలనీవాసులు మోహన్ రావు రవీంద్ర బాబు కిరణ్ కుమార్ వెంకటేశ్వరరావు అచ్యుత రామయ్య రమణయ్య, శ్రీనివాస్ విక్రం రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు నాగేష్, మహేష్, మహిళలు ఉష, అనురాధ రెడ్డి, స్థానిక కాలనీవాసులు మహిళలు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మీర్పేట్ హెచ్ బి కాలనీ బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

కాప్రా, తెలంగాణ ముచ్చట్లు:

బోనాల ఉత్సవాలలో ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ లో ఉమా మహేశ్వర్ రావు చిన్న ఆధ్వర్యం లో జరిగిన ఫలహారం బండి ఊరేగింపులో పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలో పాల్గోన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అంజయ్య,శ్రీనివాస్ ముదిరాజ్,నెమలి అనిల్,అనిల్ గుప్తా,జెమిని, మల్లేష్,ఉదయ్ కిరణ్,రాజు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## అను మ్యాచింగ్ సెంటర్ లేడీస్ ఎంపోరియంను ప్రారంభించిన

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:

మల్కాజ్గిరి నియోజకవర్గం లో

గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ లో అను మ్యాచింగ్ సెంటర్ లేడీస్ ఎంపోరియం ను స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి ప్రారంభించిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు అను రమణ వారి కుటుంబ సభ్యులు స్థానిక బి ఆర్ యస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న సరోగసీ, సంతానోత్పత్తి కేంద్ర్రాలపై చర్యలు తీసుకోవాలి

- వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ కు వినతి ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి

మేడ్చల్, తెలంగాణ ముచ్చట్లు:

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న సరోగసీ, సంతానోత్పత్తి (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని, సరోగసీ పేరుతో చైల్డ్ ట్రాఫికింగ్ కు పాల్పడుతున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంతానోత్పత్తి కేంద్రాలను తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో కోఠి లోని రాష్ట్ర ప్రజా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఆర్. పుష్ప కు ఏఐవైఎఫ్ బృందం వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్ లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తం గా సరోగసీ,సంతానోత్పత్తి (ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్) కేంద్రాలు ప్రభుత్వ అనుమతులు లేకుండా విచ్చలవిడిగా నడుస్తున్నాయన్నారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో సృష్టి ఫర్టిలిటీ సెంటర్ లో సరోగసీ పేరుతో అనధికారికంగా పిల్లలు లేని దంపతులకు సరోగసీ ద్వారా సంతానోత్పత్తి చేస్తామని చెప్పి 3050 లక్షలు వసూళ్లు చేసి దంపతులను మోసం చేయడం సిగ్గు చేటు అన్నారు.

రాష్ట్రంలో వీర్య కణాల సేకరణ కేంద్రాల్లో ఈ అక్రమ దందాలు జరుగుతున్నా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.అండ పిండ అరాచకానికి హైదరాబాద్ లోని కొన్ని ప్రైవేట్ సంతానోత్పత్తి కేంద్రాలు దందాలకు తెరలేపడం సరికాదన్నారు. అక్రమ సరోగసీ, స్పెర్మ్,చిన్నారుల ట్రాఫికింగ్ రాకెట్ పై పోలీసులు ఉక్కుపాదం మోపి, దుర్మార్గులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రత అరెస్టు అనంతరం బాగోతాలు ఒక్కొక్కటిగా బయట పడటం చూస్తే. సృష్టి ఆసుపత్రి వెనుక పలు పెద్ద ఆసుపత్రులు కూడా ఈ నీచ దందాకు పాల్పడుతున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. 2023లోనే సృష్టి ఫర్టిలిటీ సెంటర్కు లైసెన్సు ముగిసినప్పటికీ, వైద్య శాఖ అధికారులు తెరవెనుక వెన్నుదన్నుగా అక్రమ కార్యకలాపాలకు వత్తాసు పలుకుతున్నారనే అనుమానం వ్యక్తం అవుతుందన్నారు. సరోగసీ పై చట్టబద్ధత ప్రకారం ప్రక్రియ చేయకుండా, డబ్బులే పరమావధిగా తప్పులు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదే విధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ గుర్తింపు ఉన్న సంతానోత్పత్తి కేంద్రాల జాబితాను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాలకృష్ణ, శివకుమార్, రాష్ట్ర సమితి సభ్యులు షేక్ మహమూద్, కళ్యాణ్,రాజేందర్, మధుకర్, విష్ణు పాల్గొన్నారు.



## శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:

గౌతమ్ నగర్ డివిజన్ లో ని ఐ.ఎన్.నగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తో కలిసి పాల్గొన్నా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అనిత లక్ష్మణ్ కృష్ణ శ్రీనివాస్ సాయికుమార్ సుభాష్ స్థానిక బి ఆర్ యస్ నాయకులు మేకల రాము యాదవ్,మురుగేష్ అమీనుద్దీన్,వంశీముదిరాజ్ ,ఉస్మాన్,హేమంత్ పటేల్, సర్వే నరేష్, బైరు ఆనీల్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి నిధుల మంజూరు

- సత్య నగర్,విజయపురి కాలనీ లో చేపట్టనున్న పనులు

ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:

ఉప్పల్ డివిజన్‌కు నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్ ,విజయపురి కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు రూ.40 లక్షల నిధులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మంజూరు చేయించారు. ఈ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను చేపట్టనున్నారు. డివిజన్‌కు నిధులను మంజూరుకు సహకరించిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి, కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీ వాసులు.



ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్, విజయపురి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ .40లక్షలు మంజూరు అయ్యాయి. సత్యానగర్ ,విజయపురి కాలనీలవాసులకు నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను రజిత పరమేశ్వర్ రెడ్డి, దంపతులు అందచేశారు.

ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ అధ్యక్షులు లింగ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,నత్తల మహేందర్ రెడ్డి, రాజీ రెడ్డి,రాములు,నాగార్జున రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,గోవర్ధన్,మోహన్, ప్రవీణ్ కుమార్,మాధవ్ రెడ్డి, సుబ్బారావు,దివాకర్ రెడ్డి, మస్తాన్ రెడ్డి,నరేందర్ రెడ్డి,రాజు, నర్సి రెడ్డి,భిక్షంరెడ్డి,రాజేందర్, మహేందర్ రెడ్డి,జితేందర్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి పెసర్కాయల నర్సి రెడ్డి ,సత్యనగర్ కాలనీ అధ్యక్షులు విజయ్ కుమార్,అశోక్ గుప్తా, కుశంగల సతీష్,కాసజు సత్యనారాయణ,కరుణాకర్, కృష్ణ మోహన్, రజినీకాంత్, కృష్ణ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వనపర్తి ఎమ్మెల్యే రాక

- పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి

వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:

ఈనెల 30వ తేదీన పెద్దమందడి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ఆవరణంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నికి వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరవుతున్నట్లు పెద్దమందడి తాసిల్దార్ సరస్వతి తెలిపారు. కొత్త రేషన్ కార్డులు మొదటి విడత 612 రేషన్ కార్డులు మంజూరు అయినట్లు వారు తెలిపారు. కొత్త రేషన్ కార్డు మంజూరైన లబ్బిదారులు హాజరుకావాలని అన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి చేతుల మీదుగా



పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ ,మాజీ జెడ్పిటిసిలు,మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, మండల నాయకులు, గ్రామ నాయకులు హాజరుకావాలని వారు కోరారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక


## సింగల్ విండో కార్యాలయంలో రైతులకు ఫర్టిలైజర్ యురియా అందుబాటులో ఉంది

- పెద్దమందడి సింగిల్ విండో అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**



పెద్దమందడి మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలో రైతులకు ఫర్టిలైజర్ యురియా అందుబాటులో ఉందని సింగల్ విండో అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. రైతులు దీనిని సదు నియోగం చేసుకోవాలన్నారు. సింగల్ విండో కార్యాలయానికి రైతుల కోసం 3 వేల యురియా బస్తాలు వచ్చినట్లు వారు తెలిపారు. 45 కేజీల బస్తా ధర 2 వందల 67 రూపాయలు చెల్లించి తీసుకోవాలన్నారు. ఒక్కొక్క ఎకరాకు రెండు బస్తాల యురియా రైతులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సింగల్ విండో కార్యాలయానికి వచ్చేటప్పుడు రైతు పట్టా పాస్తు పుస్తకం జిరాక్స్ మరియు అధర్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని సింగల్ విండో సీఈవో జగదీశ్వర్ రెడ్డి తెలిపారు.



## అంతర్జాతీయ అవుట్రిచ్ అవార్డును సాధించిన శ్రీవిద్యను

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సత్కరించారు

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**

మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరేడ్మెట్ డివిజన్ కు చెందిన శ్రీవిద్య బడే వినోద్ అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ శనిసినాటీ ఒహియో (యూనివర్సిటీ ఆఫ్ సిన్సినాటి , ఒహియో, యుఎస్ఎ)ప్రఖ్యాత డార్విన్ టి. టర్నర్ స్కాలర్ షిప్, అంతర్జాతీయ అవుట్రిచ్ అవార్డును సాధించినందుకు శ్రీవిద్యను సత్కరించారు. శ్రీవిద్య తన 16 సంవత్సరాల చిన్న వయసులో అమెరికా లాంటి దేశంతో పోటీపడి అవార్డు సాధించడం మొట్టమొదటి దళిత విద్యార్థి కావడం అది మన మల్కాజ్గిరి వాస్తవ్యులు కావడం విశేషమ ని ఎమ్మెల్యే అభినందించారు. ఈ అవార్డు సాధించడం మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిట్ల వెంకటేశ్వర్లు ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ ఎస్టీ పిఓఏ ఆక్ట్ డివిఎంసి మెంబర్ దుంపల శరణ్ గిరి శ్రీవిద్య తల్లిదండ్రులు వినోద్ కుమార్, నవిత తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన వితరణ ప్రారంభించిన నెమలి అనిల్ కుమార్

**నాచారం, తెలంగాణ ముచ్చట్లు:**

ఉప్పల్ నియోజకవర్గంలో మల్లాపూర్ డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీ శ్రీ గణేష్ సాయిబాబా దత్తాత్రేయ స్వామి దేవస్థానం లో కీ ! శే ! వెంకటేశ్వరులు వర్ధంతి సందర్బంగా మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మైథిల్ విన్ను ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన వితరణ కార్యక్రమాన్ని గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రారంభించారు ,ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,రాజేష్,సందీప్,సంపత్,కార్తీక్,మైకేల్ పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-- ఖిల్లా ఘనపూర్ ఎస్సై నరేష్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖిల్లా ఘనపూర్ ఎస్సై నరేష్ ప్రజలకు సూచించారు. సోమవారం మండలం పరిధిలోని సోలిపూర్ గ్రామంలో ప్రజలకు సైబర్ నేరాలపై ఎస్సై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ... అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటిపి, వ్యక్తిగత బ్యాంకు సమాచారం అడిగితే ఎట్టి పరిస్థితిలో చెప్పవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాలు పెరిగి ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వాట్సాప్ లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని అన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలన్నారు. అత్యవసరమైతే 100 కు డయల్ చేయడం లేదా స్థానిక పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని ఎస్ఐ నరేష్ ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.





# పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడాలి

- స్థానిక సంస్థల ఎన్నికల సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయి.
- మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక సంస్థల ఎన్నికల సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయని గడపగడపకు బిఆర్ఎస్ కార్యకర్త తిరిగి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను ప్రతి ఒక్కరికి అర్థం అయ్యేలా ప్రచారం చేయాలని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. హసన్ పర్తి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీ కుమార్ అధ్యక్షతన మండల కేంద్రంలోని డి.ఎస్.కె గార్డెన్ లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని నాయకులతో ఎంపీటీసీ క్లస్టర్ల వారిగా సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క కార్యకర్తను కలుపుకొని పోయి పని చేయాలని సూచించారు. సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆరే ముఖ్యమంత్రి అని గడపగడపకు కార్యకర్తలు తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని తొందరలోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఒక మోసపూరితమైనటువంటి పథకమని ప్రభుత్వం ఇచ్చిన 420 బోగస్ హామీల వల్ల ప్రజలు మోసపోయారని తెలంగాణ బ్లాక్మెయిలర్ ప్రభుత్వ నడపడం చాలా బాధాకరమైన విషయమని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు విడుదల చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోస పడుతున్నారని రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో 90% టిఆర్ఎస్ పార్టీ గెలుపొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు చంద్రమోహన్, రాజు నాయక్, పాపిశెట్టి శ్రీధర్, విక్టర్ బాబు, చింతల లక్ష్మణ్, అటికం రవీందర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పట్టణ, గ్రామీణ ప్రజలకు ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో సోమవారం రోజున గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలోని పెగడపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అనేది గ్రామీణ, పట్టణ ప్రాంతంలోని ప్రజలకు వైద్య సేవలను అందిస్తుందని అన్నారు. పిహెచ్సిలు వ్యాధులను నివారించడం, చికిత్స చేయడం సాధారణ వైద్య పరీక్షలు, వ్యాధి నిర్ధారణ, ప్రాథమిక చికిత్స, వ్యాక్సిన్లు, గర్భిణీ స్త్రీల సంరక్షణ, పిల్లల సంరక్షణ ఇతర ఆరోగ్య సంబంధిత సేవలను అందిస్తాయని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో ముఖ్యమైన భాగం పీహెచ్సీలు ప్రజలకు దగ్గరగా వైద్య సేవలను అందిస్తాయన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇతర ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు ఉంటాయని ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందించే సమగ్ర విధానం ప్రాథమిక సంరక్షణ సేవలు అందించడం ద్వారా ఆరోగ్య సంరక్షణను అమలు చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా డిఎం&హెచ్ఓ అప్పయ్య, 1వ డివిజన్ కార్పొరేటర్ వరుణ గంటి అరుణకుమారి, పెగడపల్లి పిఏసిఎస్ చైర్మన్ చల్ల గోపాల్ రెడ్డి, రైతు రాజు, దేవర కొండ అనిల్ కుమార్, న్యాదరబోయిన రవి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో నిర్మించిన వాటర్ ట్యాంకులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మల్కాజ్గిరి, తెలంగాణ ముచ్చట్లు:**





గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని హిల్ టాప్ కాలనీలో ఇది సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టామని మల్కాజ్గిరి శాసనసభ్యులు మరియు రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని హిల్ టాప్ కాలనీలో కాలనీవాసులు కొంతకాలంగా నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే మూడున్నర లక్షల రూపాయల వ్యయంతో ఎమ్మెల్యే తన సొంత నిధులతో పవర్ బోరు నీటి స్టోరేజీ కోసం ఐదు వాటర్ ట్యాంకులను ఇటీవల నిర్మించారు నిర్మించిన వాటర్ ట్యాంకులను సోమవారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముల వారితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరిలో దశాబ్ద కాలంగా నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, ప్రేమ్ కుమార్, అశోక్ యాదవ్ తదితరులున్నారు.

## నకిలీ వైద్యులపై చట్ట ప్రకారం కేసులు నమోదు

**హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ లేని వ్యక్తులు ఎవరు కూడా అల్లోపతి,మోడర్న్ మెడిసిన్ వైద్య సేవలు అంధించరాదని ప్రథమ చికిత్స కేంద్రం ముసుగులో ఆశాస్త్రియ పద్ధతులలో ఇష్టం వచ్చిన ఆంటీబయోటిక్, స్టేరాయిడ్,నొప్పి ఇంజెక్షన్స్ వేయడం,ల్యాబ్ టెస్ట్ లు నిర్వహించడం,సెలైన్లు పెట్టడం,హాస్పిటల్ లాగా బెడ్స్ ఏర్పాటు చేసి ప్రజలను మోసం చేసి,ప్రజారోగ్యం దెబ్బతీసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ వి.నరేష్ కుమార్ తెలియ జేశారు. వీరికి ఒక సంవత్సరం జైలు శిక్ష,5 లక్షల వరకు జరిమానా విధిస్తారని,రెండవ సారి కేసు నమోదు అయితే 3 సంవత్సరాలు జైలు శిక్ష వేస్తారని .సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,నకిలీ వైద్యుల వద్దకు వెళ్లి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని సూచించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 53వ డివిజన్ లఇందిరా గాంధీ విగ్రహం దగ్గర సిరి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్ నిర్వాహకుడు బి.కృష్ణ ప్రసాద్ (ల్యాబ్ టెక్నీషియన్ ), భీమారంలో శ్రీ బాలాజీ క్లినిక్ నిర్వాహకుడు ఆర్. శ్రీకాంత్ (ల్యాబ్ టెక్నీషియన్ ), జవహర్ నగర్ ప్రాంతంలో మై హెల్త్ హాస్పిటల్ నిర్వాహకుడు కె.శరత్ కుమార్ (బి ఫార్మసీ గవర్నమెంట్ ఉద్యోగి ) లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ డి. లాలయ్య కుమార్,చైర్మన్ డాక్టర్ కె.మహేష్ కుమార్ ల ఫిర్యాదు మేరకు ఎన్ ఎం సి చట్టం 34,54, టి ఎస్ ఎం పి ఆర్ చట్టం 22, బి ఎన్ ఎస్ 318,319 ప్రకారం కేయూ పోలీసు స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్ (420/2025,421/2025 422/2025) నమోదు చేసినట్లు తెలిపారు.నకిలీ వైద్యుల పైన 91543 82727 నెంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచారం ఇవ్వాలని తెలియ జేశారు.





## అధైర్య పడొద్దు మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామనికి చెందిన వల్దాస్ వెంకటయ్య గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందడం జరిగింది. విషయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి వల్దాస్ వెంకటయ్య గౌడ్ కుటుంబ సభ్యులకు 5000/రూపాయల ఆర్థిక సహాయం గ్రామ కాంగ్రెస్ నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ వల్దాస్ వెంకటయ్య గౌడ్ కుటుంబానికి అండగా ఉంటుందని, అధైర్య పడద్దని మనో ధైర్యాన్ని ఇవ్వమని గ్రామ కాంగ్రెస్ నాయకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణ రెడ్డి, పెద్దమందడి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, పెద్దమందడి ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్ శంకర్ రెడ్డి , రాఘ్మారెడ్డి, చెరుకు నాగరాజు, దాసరి రాములు ,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
మంగళవారం-29- జూలై 2025


# బోనాల జాతర,పలహారం బండి ఊరేగింపు

- మంత్రి కోమటి రెడ్డి వెంకటే్ రెడ్డి
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్, తెలంగాణ ముచ్చట్లు:**



ఉప్పల్ నియోజకవర్గం చిలుకనగర్ లో అంగరంగ వైభవంగా బోనాల జాతర పండగ జరిగింది, ఘనంగా పలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి . ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి, ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్ రైళ్లు..!





వందే భారత్ స్లీపర్ రైళ్లలో సాధారణ రైళ్లలో ఇంకా అందుబాటులో లేని అనేక ఫీచర్లు ఉంటాయి. ఈ రైళ్లలో ఆటోమేటిక్ డోర్లు ఉంటాయి. అంటే, రైలు ఆగి స్టార్ట్ అయినప్పుడు తలుపులు ఆటోమేటిక్‌గా తెరుచుకుని మూసుకుపోతాయి. భారతీయ రైల్వేలు ఇప్పుడు రైల్వే ప్రయాణికులకు మరో పెద్ద సౌకర్యాన్ని అందించడానికి సన్నాహాలు చేస్తోంది. త్వరలో దేశంలో వందే భారత్ స్లీపర్ రైళ్లు నడుస్తున్నట్లు కనిపిస్తుంది. ఈ రైళ్లను సుదూర, మధ్యస్థ దూర ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా, వేగంగా, ఆధునికంగా చేయడానికి ప్రత్యేకంగా రూపొందించారు. ఇప్పుడు ప్రయాణికులకు గొప్ప సౌకర్యాలు లభించడమే కాకుండా ప్రయాణ అనుభవం కూడా పూర్తిగా కొత్తగా, మెరుగ్గా ఉంటుంది.

వందే భారత్ స్లీపర్ రైలు ఎలా ఉంటుంది : వందే భారత్ స్లీపర్ రైళ్లలో సాధారణ రైళ్లలో ఇంకా అందుబాటులో లేని అనేక ఫీచర్లు ఉంటాయి. ఈ రైళ్లలో ఆటోమేటిక్ డోర్లు ఉంటాయి. అంటే, రైలు ఆగి స్టార్ట్ అయినప్పుడు తలుపులు ఆటోమేటిక్‌గా తెరుచుకుని మూసుకుపోతాయి. బెర్తులు అంటే స్లీపింగ్ సీట్లు చాలా సౌకర్యవంతంగా ఉంటాయి. ప్రయాణికులకు ఆన్‌బోర్డ్ వైఫై సౌకర్యం కూడా ఉంటుంది. రైలు డిజైన్ విమానం లాగా ఉంటుంది. ఇది ప్రయాణికులకు ప్రయాణ సమయంలో శాంతి, భద్రత, సౌలభ్యం మెరుగైన అనుభవాన్ని అందిస్తుంది. ఇది సెమీహైస్పీడ్ రైలు అవుతుంది. ఇది వేగంగానే ఉంటుంది. కుదుపుల అనుభూతి తక్కువగా ఉంటుంది. వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కేందుకు సిద్ధంగా ఉందని, త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి రానుందని రైల్వే మంత్రి శుక్రవారం రాజ్యసభకు తెలిపారు. ఈ రైలు మొదటి నమూనా సిద్ధం చేసిందని, దాని ఫీల్డ్ ట్రయల్ కూడా విజయవంతమైందని ఆయన తెలిపారు. వందే భారత్ స్లీపర్ రైలు రూపకల్పన ఇప్పుడు పూర్తిగా ఖరారు చేసినట్లు రైల్వే మంత్రి తెలిపారు. ప్రస్తుతం 10 రైళ్లు తయారీ ప్రక్రియలో ఉన్నాయి. వీటితో పాటు చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో మరో 50 రైళ్లు ఉత్పత్తి అవుతున్నట్లు చెప్పారు. అదే సమయంలో మొత్తం 200 వందే భారత్ స్లీపర్ రైళ్ల తయారీకి వివిధ కంపెనీలకు కాంట్రాక్టులు ఇచ్చినట్లు చెప్పారు. వీటిలో 'కైనెట్ రైల్వే సొల్యూషన్స్ లిమిటెడ్' అనే కంపెనీకి 16 కోచ్‌లతో 120 రైళ్లను తయారు చేసే బాధ్యతను అప్పగించారు. అయితే, ఈ ఒప్పందాన్ని 24 కోచ్‌లతో 80 రైళ్లకు మార్చారా అని తృణమూల్ ఎంపీ సాకేత్ గోఖలే ప్రశ్న లేవనెత్తారు. దీనిపై మంత్రి కూడా స్పష్టత ఇచ్చారు. మరియు నిర్దేశించిన నిబంధనల ప్రకారం.. అన్ని మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే కొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లు దేశంలో రైలు ప్రయాణంలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి.

# బీమా కంపెనీలు పల్లె బాట పట్టాల్సిందే




**75,000 గ్రామ పంచాయతీలకు చేరువ కావాలి: ఐఆర్‌డీఏఐ**

బీమా కంపెనీలు గ్రామ ప్రాంతాలకూ తమ సేవలను విస్తరించాలని బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) స్పష్టం చేసింది. ఇందుకోసం 'మాస్టర్ సర్క్యులర్ ఆన్ రూరల్, సోషల్ సెక్టర్ అండ్ మోటార్ థర్డ్ పార్టీ ఆబ్లిగేషన్స్, 2025 పేరుతో ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల ప్రకారం లైఫ్, జనరల్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు వచ్చే రెండేళ్లలో తమ సేవలను 75,000 గ్రామ పంచాయతీలకు విస్తరించాలి. ఇందు లో 25,000 గ్రామ పంచాయతీలను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో, మిగతా 50,000 గ్రామ పంచాయతీలను వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి కవర్ చేయాల్సి ఉంటుంది. ఈ కంపెనీలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తమ మొత్తం పాలసీల్లో 15 శాతం, వచ్చే ఆర్థిక సంవత్సరం 25 శాతం గ్రామ పంచాయతీల్లో విక్రయించాలి. ఇందుకు సంబంధించి విధి విధానాలను లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ నిర్ణయిస్తాయని ఐఆర్‌డీఏఐ తెలిపింది.

# టీసీఎస్ ఉద్యోగాల్లో కోత..! ఈసారి 12వేల మంది ఔట్..!




కృత్రిమ మేధ రాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ సైతం భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వచ్చే ఏడాది వరకూ తమ స్టాఫ్‌లో 1,200 వేల మందిని తొలగించనుందీ కంపెనీ. ప్రధానంగా మధ్య స్థాయి, సీనియర్ హోదాలోని వాళ్లను ఇంటికి పంపేందుకు సన్నాహకాలు చేస్తున్నట్టు ఆదివారం మనీ కంట్రోల్ వార్తా సంస్థతో కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే.కృతివాసన్ వెల్లడిరచారు. ఐటీ రంగంలో ఏఐతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. అందులో ఉద్యోగాల్లో కోత కూడా ఒకటి. మెటా సహా పలు సంస్థలు లే ఆఫ్స్ ప్రకటిస్తుండగా.. భారత కంపెనీ టీసీఎస్ కూడా తమ సిబ్బందిని 2 శాతానికి తగ్గించుకునే పనిలో నిమగ్నమైంది. వచ్చే ఏడాది వరకూ దాదాపు 12 వేల మందిని తొలగించేందుకు ప్రణాళికలు చేస్తోంది టీసీఎస్.

# రైతులను మరింత బలోపేతం చేస్తున్న పతంజలి కిసాన్ సమృద్ధి యోజన..!



పతంజలి ఆయుర్వేద ప్రకారం, ఈ రంగాన్ని బలోపేతం చేయడంలో, స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడంలో కంపెనీ ముందంజలో ఉంది. తన వివిధ కార్యక్రమాల ద్వారా, పతంజలి గ్రామీణ, పట్టణ వ్యవస్థాపకులకు సాధికారత కల్పిస్తోందని, స్వావలంబన భారతదేశం అనే కలను సాకారం చేసుకోవడంలో కూడా సహాయపడుతుందని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థలో సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల రంగం కీలక పాత్ర పోషిస్తుంది. దేశ %Gణూ%లో 30 శాతానికి పైగా వాటాను అందిస్తుంది. లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తుంది. పతంజలి ఆయుర్వేద ప్రకారం, ఈ రంగాన్ని బలోపేతం చేయడంలో, స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడంలో కంపెనీ ముందంజలో ఉంది. స్థానిక రైతుల నుండి నేరుగా ముడి పదార్థాలను సేకరించడం, 'కిసాన్ సమృద్ధి యోజన' ద్వారా వారిని డిజిటల్‌గా శక్తివంతం చేయడం, దేశవ్యాప్తంగా మహిళా వ్యవస్థాపకులకు మద్దతు ఇవ్వడం ద్వారా ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతకు దోహదపడుతున్నట్లు పతంజలి పేర్కొంది. సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల రంగం భారత ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తుంది. దేశ %Gణూ%లో 30 శాతానికి పైగా దోహదపడుతుంది. లక్షలాది మందికి ఉపాధిని సృష్టిస్తుంది.

పతంజలి ఆయుర్వేద ప్రకారం, ఈ రంగాన్ని బలోపేతం చేయడంలో, స్థానిక వ్యాపారాలను ప్రోత్సహించడంలో కంపెనీ ముందంజలో ఉంది. తన వివిధ కార్యక్రమాల ద్వారా, పతంజలి గ్రామీణ, పట్టణ వ్యవస్థాపకులకు సాధికారత కల్పిస్తోందని, స్వావలంబన భారతదేశం అనే కలను సాకారం చేసుకోవడంలో కూడా సహాయపడుతుందని చెప్పారు. "స్థానిక రైతులు, ఉత్పత్తిదారుల నుండి నేరుగా ముడి పదార్థాల కొనుగోలులో పతంజలి అతిపెద్ద సహకారం అందిస్తోంది. కంపెనీ రైతుల నుండి మూలికలు, ధాన్యాలు, నూనెలు, ఇతర ముడి పదార్థాలను సేకరిస్తుంది. తద్వారా వారి ఆదాయం పెరుగుతుంది. ఈ చర్య సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుందని కంపెనీ తెలిపింది. హరిద్వార్‌లోని పతంజలి ఫుడ్ అండ్ హెర్బల్ పార్క్ స్థానిక సమాజాలకు ప్రధాన కేంద్రంగా మారింది. ఇక్కడ రైతు సంఘాలు, పంచాయతీలు, స్వయం సహాయక బృందాలు సహకార వ్యవసాయంలో పాల్గొనడానికి ప్రోత్సహించబడ్డాయి. ఇది వందలాది మందికి ఉపాధిని కల్పించింది. గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచింది.

# జర్నలిస్టు తిరుపతి రెడ్డిని పరామర్శించిన ఐజేయు నాయకులు

- మధు గౌడ్ టీ యూ డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

వనపర్తి జిల్లా కొత్తకోట మండల రిపోర్టర్ గా ప్రజపక్షం పత్రికలో పని చేస్తున్న తిరుపతి రెడ్డి ఇటీవల అనారోగ్యం కు గురి అయ్యి మహబూబ్ నగర్ లో వైద్యం పొందారు. విషయం తెలుసుకున్న టి యు డబ్ల్యూ జె( ఐ జె యు ) నాయకులు సోమవారం సాయంత్రం తిరుపతి రెడ్డి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకన్నారు. ఆరోగ్యపరంగా గాని ఇతర ఏదేని సమస్యల పరంగా గాని ఇబ్బంది ఉంటే తమ దృష్టికి తెస్తే వాటిపరిష్కరం విషయంలో యూనియన్ అండగా ఉంటుందని బరోసా కల్పించారు. పరామర్శించిన వారిలో టి యు డబ్ల్యూ జే (ఐ జె యు) రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్, ఐ జె యు జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి వనపర్తి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి మాధవరావు, బి రాజు, ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, కోశాధికారి డి మన్యం, వనపర్తి నియోజకవర్గం అధ్యక్షులు బేక్కరీ విజయ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి అరుణ్, జర్నలిస్ట్ ఈశ్వర్ ఉన్నారు.




# డీఈసీ ఇన్‌ఫ్రాకు రూ 613 కోట్ల ఆర్డర్లు

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న డీఈసీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు ప్రతిష్ఠాత్మక కాంట్రాక్టులు లభించాయి. ఆర్డర్‌లో భాగంగా ఢల్లీలోని నార్త్ బ్లాక్‌లోని భవనాల కన్జర్వేషన్, రెట్రోఫిట్టింగ్‌తో పాటు ఒక సర్వీస్ బిల్డింగ్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సీపీడబ్ల్యూడీ నుంచి లభించిన ఈ కాంట్రాక్టు విలువ రూ.317.32 కోట్లు. రెండేళ్లలో ఈ కాంట్రాక్ట్‌ను పూర్తి చేయాల్సి ఉంటుంది. మరొక కాంట్రాక్ట్‌లో భాగంగా పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఉన్న నేతాజీ నగర్‌లోని సెంట్రల్ విస్టాలో ఇంటర్నల్ ఫినిషింగ్, ఫర్నీచర్ ఫినిషింగ్, ఎలక్ట్రికల్, మెకానికల్ పనులను ఏడాదిలోగా పూర్తి చేయాలి. ఈ కాంట్రాక్టు విలువ రూ.295.91 కోట్లు అని కంపెనీ తెలిపింది.




# పసిడి ర్యాలీకి బ్రేక్

దేశీయ మార్కెట్లో పసిడి ర్యాలీకి బ్రేక్ పడినట్టు కనిపిస్తోంది. గత వారం ఒక దశలో ఫ్యూచర్స్ మార్కెట్లోనూ పసిడి ధర రూ.లక్ష మించిపోయింది. చివరికి వారాంతంలో అక్టోబరులో డెలివరీ ఇచ్చే 10 గ్రాముల మేలిమి బంగారం ధర మల్టీ కమోడిటీస్ ఎక్స్ఛేంజీ (ఎంసీఎక్స్)లో 2.74 శాతం నష్టపోయి రూ.98,764 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ పసిడి? ధర నేలచూపులు చూస్తోంది. ఔన్స్ (31.10 గ్రాములు) మేలిమి బంగారం ధర 1.12 శాతం నష్టపోయి 3,335.60 డాలర్ల వద్ద ముగిసింది. ఈ వారం ఇది మరింత దిద్దుబాటుకు లోనయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా. 'జూలైలో పసిడి ధరలు బాగానే పెరిగాయి. అయితే సురక్షిత పెట్టుబడి అనే భావన సన్నగిల్లడం, అమెరికాఈయూ, అమెరికాచైనా మధ్య వాణిజ్య ఒప్పందాలు కుదురుతాయనే అంచనాలతో ప్రస్తుతం పసిడి ధర దిద్దుబాటుకు లోనవుతోంది' అని ఏంజిల్ వన్, డిప్యూటీ వైస్ ప్రెసిడెంట్ (రీసెర్చ్) ప్రథమేశ్ మాల్యా చెప్పారు. లాభాల స్వీకరణ అమ్మకాలు కూడా ఇందుకు తోడయ్యాయి. అమెరికా జీడీపీ గణాంకాలు, డాలర్‌తో రూపాయి మారకం విలువ, వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ నిర్ణయం సహా చైనా కేంద్ర బ్యాంక్ కొనుగోళ్లు.. ఈ వారం దేశీయ మార్కెట్లో పసిడి ధరలను నిర్ణయించే వీలుంది.



## ఆపరేషన్ సింధూర్ ముగియలేదు

- **పాక్ ఓటమిని అంగీకరించి కాళ్లబేరానికి వచ్చింది..**
  **- రాజ్‌నాథ్ సింగ్**



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ముగియలేదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ప్రస్తుతానికి విరామం ఇచ్చినట్లు చెప్పారు. దాయాది తోక జాడిస్తే గట్టిగా బదులు ఉంటుందని హెచ్చరించారు. లోక్‌సభ లో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ సందర్భంగా రాజ్‌నాథ్ మాట్లాడారు. త్రివిధ దళాల పరాక్రమాన్ని చూసి పాక్ తట్టుకోలేకపోయిందని చెప్పారు. వెంటనే కాళ్ల బేరానికి వచ్చిందన్నారు. పాక్ డీజీఎంవో వెంటనే భారత్‌ను సంప్రదించినట్లు చెప్పారు. 'మన సైనిక దళం చేసిన ఖచ్చితమైన దాడుల తర్వాత పాక్ కాళ్లబేరానికి వచ్చింది. ఓటమిని అంగీకరించింది. యుద్ధాన్ని ఆపాలని ప్రతిపాదించింది. ప్రస్తుతానికి ఈ ఆపరేషన్‌ను ఆపాం. భవిష్యత్తులో పాకిస్థాన్ దాడులకు పాల్పడితే.. గట్టిగా బదులిస్తాం' అని రాజ్‌నాథ్ హెచ్చరించారు. పాక్ దాడులను మన సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టిందని రాజ్‌నాథ్ తెలిపారు. పాక్ నుంచి వచ్చిన అన్ని దాడులను ఎదుర్కొన్నట్లు చెప్పారు. మన వాయుసేన పరాక్రమాన్ని ప్రపంచమంతా చూసిందన్నారు. సైనిక సత్తాను ప్రశ్నించడం విపక్షాలకు సరికాదని రక్షణమంత్రి మండిపడ్డారు. భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్' విజయవంతమైందని లోక్‌సభలో గట్టిగా చెప్పారు. సైనిక చర్యలపై ప్రశ్నలు వేసేటప్పుడు ఆచితూచి, ఆలోచించి ప్రశ్నించాలని విపక్షాలకు సూచించారు.

## పహల్గామ్‌లో టూరిస్టులను చంపిన ముగ్గురు ఉగ్రవాదులు హతం



పహల్గామ్ దాడికి భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. శ్రీనగర్ లోని హర్వాన్‌లద్వాస్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆపరేషన్ మహదేవ్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమైనట్టు సైన్యం ప్రకటించింది. ఇవాళ ఉదయం 11 గంటలకు ఆపరేషన్ మహదేవ్‌ను ప్రారంభించారు. సంచార జాతులు ఇచ్చిన సమాచారంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఆపరేషన్ మహదేవ్‌లో ఇద్దరు ఉగ్రవాదులకు గాయాలయ్యాయి. ఆర్మీ , సీఆర్‌పీఎఫ్ , జమ్ముకశ్మీర్ పోలీసుల జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఎన్‌కౌంటర్‌లో హతమైన ఉగ్రవాదులపై ఒక్కొక్కరి మీద రూ. 20 లక్షల రివార్డు ఉన్నట్టు తెలుస్తోంది. ఆసిఫ్ ఫౌజీ , సులేమాన్‌షా , అబూ తల్హా అనే ఉగ్రవాదులు చనిపోయినట్టు తెలుస్తోంది.
పహల్గామ్ దాడిలో 26 మంది టూరిస్టులను కాల్చిచంపారు ఉగ్రవాదులు. ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదులు పహల్గామ్‌లో మారణహోమానికి పాల్పడ్డారు. ఓవైపు లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరుగుతున్న వేళ్ల పహల్గామ్ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల ఎన్‌కౌంటర్ ప్రాధాన్యతను సంతరించుకఉంది. ఈ ఘటన తరువాత శ్రీనగర్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. కాగా.. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఆపరేషన్ సింధూర్ అంటూ ప్రతిదాడికి దిగింది భారత్.. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఖచ్చితమైన దాడుల ద్వారా రివేంజ్ తీర్చుకుంది.



## గబ్బిలాల మాంసాన్ని చికెన్‌గా అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

- **తమిళనాడులోని సేలం జిల్లాలో ఘటన**
- **గబ్బిలాల మాంసాన్ని వండి చికెన్‌గా విక్రయిస్తున్న వైనం**
- **థోపూర్ రామస్వామి అటవీ పరిధిలో వేటగాళ్లను అదుపులోకి తీసుకున్న అటవీ అధికారులు**

తమిళనాడులోని సేలం జిల్లాలో దారుణమైన ఘటన వెలుగు చూసింది. ఒమలూర్ సమీపంలోని డానిష్‌పేట్టై వద్ద గబ్బిలాలను వేటాడి, వాటిని వండి, ఆ మాంసాన్ని చికెన్‌గా విక్రయిస్తున్నారనే ఆరోపణలపై ఇద్దరు వ్యక్తులను అటవీ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిని కమల్, సెల్వంగా గుర్తించారు. తోపూర్ రామస్వామి అటవీ పరిధిలో పలుమార్లు గన్‌షాట్‌ల శబ్దాలు వినిపించినట్టు అటవీ అధికారులకు సమాచారం అందింది. ఈ సమాచారం ఆధారంగా ఫారెస్ట్ రేంజర్ విమల్ కుమార్ నేతృత్వంలోని ఒక బృందం తనిఖీ చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకుంది. ఈ ఇద్దరు వ్యక్తులు అటవీ ప్రాంతంలో ఫ్రూట్ బ్యాట్‌ల (పండ్లు తినే గబ్బిలాలు)ను వేటాడి, వాటిని వండి, చికెన్ మాంసంగా విక్రయిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. ఈ ఘటనపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. ఫ్రూట్ బ్యాట్‌లు భారతీయ వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 కింద షెడ్యూల్ జాతిగా రక్షణ పొందుతున్నాయి. వీటిని వేటాడటం లేదా అమ్మడం పూర్తిగా చట్ట విరుద్ధం. ఈ నేరానికి గరిష్టంగా ఏడేళ్ల జైలు శిక్ష, జరిమానా విధించవచ్చు. 2021లో తుమకూరు జిల్లాలో 25 ఫ్రూట్ బ్యాట్‌ల కళేబరాలను రవాణా చేస్తుండగా అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అప్పుడు కూడా వాటిని మాంసం కోసం బెంగళూరు, తుమకూరులో అమ్మేందుకు రవాణా చేస్తున్నారని తెలిసింది. ఫ్రూట్ బ్యాట్‌ల వేట వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అరెస్టయిన కమల్, సెల్వంపై వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 సెక్షన్ 9, 39 కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నేరాలకు గరిష్టంగా రూ. 3 లక్షల జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష విధించవచ్చు.

# దేశ ప్రజలను రక్షించడం మా బాధ్యత

- **భారత సైనికులకు నా సెల్యూట్**
- **లక్ష్యాలను సాధించాం.. అందుకే యుద్ధం ఆపాం**
- **సిందూర్‌పై చర్చ సందర్భంగా రాజ్‌నాథ్ స్పష్టం**



లోక్‌సభ లో 'ఆపరేషన్ సిందూర్'పై ప్రభుత్వం చర్చ ప్రారంభించింది. పలుమార్లు వాయిదాల అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. సభ ప్రారంభం కాగానే సిందూర్‌పై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ భారత సైన్యం సత్తాకు నిదర్శనమని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. ఆత్మ రక్షణ కోసమే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు వెల్లడిరచారు. 'ఆపరేషన్ సిందూర్ భారత సైన్యం సత్తాకు నిదర్శనం. భారత సైనికులకు నా సెల్యూట్. దేశ ప్రజలను రక్షించడం మా బాధ్యత. పాక్ పౌరులకు నష్టం కలగకుండా దాడులు చేశాం. 22 నిమిషాల్లో ఆపరేషన్‌ను పూర్తి చేశాం. 100 మందికిపైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాం. పహల్గాం ఉగ్రదాడిలో అమాయకులు బలయ్యారు. ఆత్మరక్షణమే కోసమే ఆపరేషన్ సిందూర్ చేపట్టాం. ఈ ఆపరేషన్‌తో అద్భుతమైన ఫలితాలను సాధించాం. ఉగ్రవాదులను అంతం చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం' అని రక్షణ మంత్రి తెలిపారు. దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీర సైనికులకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఈ సందర్భంగా నివాళులు అర్పించారు.

ఆపరేషన్ ఆపాలని ఎలాంటి ఒత్తిడీ రాలేదు.. ఆపరేషన్ సిందూర్ ఆపాలని ఎలాంటి ఒత్తిడీ రాలేదని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. భారత సైనిక స్థావరాలపై దాడికి పాక్ యత్నించినట్లు చెప్పారు. పాక్ దాడులను సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టిందన్నారు. ముందుగా నిర్ణయించిన సైనిక లక్ష్యాలను సాధించినందుకే భారత్ తన చర్యను నిలిపివేసిందని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిడితోనో ఆపరేషన్ నిలిపివేసినట్లు చెప్పడం సరికాదని వ్యాఖ్యానించారు. 'ఉగ్రదాడిలో అమాయకులు బలయ్యారు. ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయడానికే ఈ ఆపరేషన్ ప్రారంభించాం. సరిహద్దు దాటడం, అక్కడి భూభాగాన్ని స్వాధీనం చేసుకోవడం ఆపరేషన్ సిందూర్ లక్ష్యం కాదు. ఈ ఆపరేషన్ వెనుక ముఖ్య ఉద్దేశం పాక్ చాలాఏళ్లుగా పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని నిర్మూలించడం' అని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు 16 గంటల చొప్పున ఉభయ సభలకు సమయం కేటాయించిన విషయం తెలిసిందే. సోమవారం లోక్‌సభ, మంగళవారం రాజ్యసభలో ప్రత్యేక చర్చ ప్రారంభం కానున్నది. లోక్‌సభలో ఈ చర్చ ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకే ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విపక్ష ఇండియా కూటమి ఎంపీల నిరసనతో సభ వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే సిందూర్‌పై చర్చ ఆలస్యంగా ప్రారంభమైంది. ప్రస్తుతం సభలో చర్చ కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ వెనుక ముఖ్య ఉద్దేశం పాక్ చాలాఏళ్లుగా పెంచి పోషిస్తున్న ఉగ్రవాదాన్ని నిర్మూలించడం' అని రాజ్‌నాథ్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు 16 గంటల చొప్పున ఉభయ సభలకు సమయం కేటాయించిన విషయం తెలిసిందే. సోమవారం లోక్‌సభ, మంగళవారం రాజ్యసభలో ప్రత్యేక చర్చ ప్రారంభం కానున్నది. లోక్‌సభలో ఈ చర్చ ఇవాళ మధ్యాహ్నం 12 గంటలకే ప్రారంభం కావాల్సి ఉంది. అయితే, బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విపక్ష ఇండియా కూటమి ఎంపీల నిరసనతో సభ వాయిదా పడుతూ వచ్చింది. ఈ క్రమంలోనే సిందూర్‌పై చర్చ ఆలస్యంగా ప్రారంభమైంది. ప్రస్తుతం సభలో చర్చ కొనసాగుతోంది.

## ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచే వచ్చారని ఎలా చెబుతున్నారు


- **దాడి జరిగి ఇంతకాలమైనా ఒక్క ఉగ్రవాదినీ పట్టుకోలేదేమని నిలదీసిన కేంద్ర మాజీ మంత్రి**



ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చారని అరెస్టు చేసిన వారి పరిస్థితి ఏంటన్న చిదంబరం జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరం వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు మనదేశానికి చెందిన వారేనని అన్నారు. వారు పాకిస్థాన్ నుంచి వచ్చారని కేంద్రం ఎలా నిర్ధారించిందని చిదంబరం ప్రశ్నించారు. ఈమేరకు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చిదంబరం ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడిపై దర్యాప్తు జరుపుతున్న నేషనల్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఎన్ఐఏ) ఇప్పటి వరకూ ఎలాంటి నివేదిక ఇవ్వలేదని గుర్తుచేశారు. దర్యాప్తు వివరాలను ప్రభుత్వం కూడా బయటపెట్టడంలేదని, ఇన్ని రోజులు గడిచినా ఒక్క ఉగ్రవాదిని కూడా పట్టుకోలేదేమని నిలదీశారు. పహల్గాంలో దాడి చేసిన ఉగ్రవాదులను అసలు గుర్తించారా..? ఇన్ని రోజులుగా ఎన్ఐఏ అధికారులు ఏం చేస్తున్నారు? ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచే వచ్చారని ఎలా నిర్ధారించారు? దానికి ప్రభుత్వం వద్ద ఉన్న ఆధారాలేంటి? దర్యాప్తు వివరాలను కేంద్రం ఎందుకు బయటపెట్టడంలేదు? అంటూ చిదంబరం పలు ప్రశ్నలు సంధించారు. ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చారనే ఆరోపణలతో పలువురు స్థానికులను పోలీసులు అరెస్టు చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ.. వారి పరిస్థితి ఏమైందని, విచారణలో వారు వెల్లడిరచిన వివరాలను కేంద్రం బయటకు వెల్లడిరచక పోవడానికి కారణమేంటని చిదంబరం ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్ పైనా చిదంబరం సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ లోని ఉగ్ర స్థావరాలపై దాడుల సందర్భంగా పొరపాట్లు దొర్లాయని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) బహిరంగంగానే అంగీకరించారని చిదంబరం పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా మన దేశానికి జరిగిన నష్టాన్ని కేంద్రం ఉద్దేశపూర్వకంగా దాచిపెడుతోందని ఆరోపించారు. యుద్ధంలో రెండువైపులా నష్టం వాటిల్లుతుందనే విషయం అందరికీ తెలుసని చిదంబరం పేర్కొన్నారు.


## మా ఆర్థిక వ్యవస్థను ఆపేయమంటారా?

- **రష్యా చమురు కొనుగోలుపై భారత రాయబారి ఘాటు వ్యాఖ్యలు..**



**లండన్:** రష్యా నుంచి చమురు కొనుగోలుపై పాశ్చాత్య దేశాల విమర్శలను బ్రిటన్‌లో భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి తోసిపుచ్చారు. ఏ దేశమూ అకస్మాత్తుగా తన ఆర్థిక వ్యవస్థను మూసివేయదని ఘాటుగా స్పందించారు. బ్రిటిష్ రేడియో స్టేషన్ టైమ్స్ రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంలో భారతదేశాన్ని ప్రశ్నిస్తున్న అనేక యూరోపియన్ దేశాలు వాళ్ల అవసరాల కోసం ఆ దేశాల నుంచే ఇంధనం, ఇతర వనరులు కొనుగోలు చేస్తున్నాయని గుర్తుచేశారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యా నుంచి ఇతర దేశాలు ఇంధనం కొనుగోలు చేయవద్దని పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే.
భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి బ్రిటన్ రేడియో స్టేషన్ 'టైమ్స్ రేడియో'కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా రష్యాతో భారత సంబంధాల గురించి చర్చకు వచ్చింది. ఇండియా చమురు అవసరాల్లో 80 శాతం రష్యానే తీరుస్తోందని ఆయన వెల్లడిరచారు. మా దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకునేందుకు మేం డిస్కౌంట్లలో కొనుగోలు చేస్తే తప్పేంటని ప్రశ్నించారు. మరి, మేం ఏం చేయాలని మీ దేశాలు (పశ్చిమ దేశాలను ఉద్దేశిస్తూ) కోరుకుంటున్నాయి? మా ఆర్థిక వ్యవస్థను పూర్తిగా స్విచ్ఛాఫ్ చేసుకోవాలా? అని ప్రశ్నించారు.
రష్యా, భారత్ మధ్య సంబంధం చమురుకే పరిమితం కాదని భారత హైకమిషనర్ విక్రమ్ దొరైస్వామి స్పష్టం చేశారు. ఒకప్పుడు పాశ్చాత్య దేశాలు భారతదేశానికి ఆయుధాలను విక్రయించలేదని.. కానీ న్యూఢిల్లీపై దండెత్తే పొరుగువారికి సరఫరా చేశాయని గుర్తుచేశారు. క్లిష్ట పరిస్థితుల్లో మాస్కో ఇండియాతో సత్సంబంధాలు కొనసాగించిందని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద చమురు దిగుమతిదారుగా ఉంది. ఎప్పటినుంచో మధ్యప్రాచ్య దేశాల నుంచి చమురును కొనుగోలు చేస్తోంది. కానీ, ఉక్రెయిన్‌తో పోరు ఏళ్ల తరబడి కొనసాగుతున్న నేపథ్యంలో.. ఆర్థిక వనరులు సమకూర్చుకునేందుకు రష్యా భారీ తగ్గింపులో చమురు అమ్మకాలు ప్రారంభించింది. దీంతో ఉక్రెయిన్‌కు అండగా నిలబడుతున్న పాశ్చాత్య దేశాలు మాస్కో నుంచి చమురు దిగుమతి చేసే వారిపై మండిపడుతున్నాయి. చమురు, ఇతర వనరులేవీ దిగుమతి చేసుకోవద్దంటూ ఆంక్షలు విధించాయి. అయినా, ఇండియా చిరకాల మిత్రదేశంగా ఉన్న రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తూనే ఉంది.

## జలపాతంలో కొట్టుకుపోయిన కుటుంబం..!



**చేతిలో స్మార్ట్ ఉంటే చాలు రీల్స్, ఫోట్స్, సెల్ఫీలంటూ చాలా మంది హంగామా చేస్తుంటారు. సమయం, సందర్భం ఏదైనా సరే వెంటనే ఒక సెల్ఫీ క్లిక్ మనిపించాల్సిందే. సెల్ఫీ మోజులో పడి ఇప్పటికే చాలా మంది ప్రజలు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటన అనేకం వార్తల్లో విన్నాం, చూశాం. తాజాగా అలాంటి విషాద సంఘటన రఊఠ?ండ్‌లో చోటు చేసుకుంది. సెల్ఫీ మోజులో ఒక కుటుంబం జలపాతంలో కొట్టుకుపోయింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. రఊఠ?ండ్ ధన్‌బాద్ సమీపంలోని భటిండా జలపాతం వద్ద సెల్ఫీ మోజులో నలుగురు జల ప్రవాహంలో కొట్టుకుపోయారు. జులై 27 ఆదివారం రోజున పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఒక కుటుంబం జలపాతం చూసేందుకు వచ్చారు. అక్కడే వారంతా సెల్ఫీలు తీసుకుంటుండగా ప్రమాదవశాత్తు వారిలో ఒకరు జారి నీటిలో పడిపోయారు. వేగంగా ప్రవహించే వాగు దగ్గర సెల్ఫీలు తీసుకుంటుండగా ఒక మహిళ కాలుజారి నీటిలో పడిరది. ఆమె నీళ్లలో పడి కొట్టుకుపోవడం చూసి ఆమె భర్త, కొడుకు, కుమార్తె ఆమెను కాపాడటానికి నదిలో దూకారు. కానీ, బలమైన నీటి ప్రవాహం కారణంగా నలుగురూ మునిగిపోవడం ప్రారంభించారు. సమీపంలో చేపలు పడుతున్న స్థానికులు ఈ గందరగోళాన్ని గమనించి వెంటనే సహాయం చేయడానికి పరుగెత్తారు. వారు నీటిలోకి దూకి నలుగురినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. ఈ సంఘటన ప్రసిద్ధ పర్యాటక ప్రదేశంలో భయాందోళనలను రేకెత్తించింది. వేగంగా ప్రవహిస్తున్న నీటిలో మునిగిపోతుండగా స్థానికులు, మత్స్యకారులు సకాలంలో స్పందించి వారిని ప్రాణాలతో కాపాడారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. భటిండా జలపాతంలో సెల్ఫీలు తీసుకుంటూ ప్రమాదాలకు గురైన ఘటనలు గతంలోనూ చాలా సార్లు జరిగాయని స్థానికులు చెబుతున్నారు.. 2024 ఆగస్టులో సెల్ఫీలు తీసుకుంటూ ముగ్గురు వ్యక్తులు కొట్టుకుపోగా స్థానికులు వారిని రక్షించారని చెప్పారు. కాగా, తాజాగా ప్రమాదం నుంచి బయటపడిన కుటుంబ సభ్యులను చికిత్స కోసం సమీపంలో ఆసుపత్రికి తరలించారు.**

## ఇళయరాజా పిటీషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ: ప్రఖ్యాత సంగీత దర్శకుడు ఇళయరాజా వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. సంగీతానికి సంబంధించిన 536 వర్క్స్ అంశంలో ఇళయరాజా కాపీరైట్ కేసు వేశారు. అయితే బాంబే హైకోర్టులో ఉన్న ఆ కేసును మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేయాలని అత్యున్నత న్యాయస్థానాన్ని ఆయన అభ్యర్థించారు. ఆ పిటిషన్‌ను ఇవాళ సుప్రీం తిరస్కరించింది. సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్, ఎన్వీ అంజారియాలతో కూడిన ధర్మాసనం ఆ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా సుమారు 1500 చిత్రాలకు 7500 పాటలు కంపోజ్ చేశారు. అయితే ఇళయరాజాకు చెందిన మ్యూజిక్ ఎన్ మేనేజ్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ వద్ద ఉన్న 536 పాటలను అక్రమంగా వాడుకుంటున్నట్లు సోనీ మ్యూజిక్ ఎంటర్‌టైన్మెంట్ ఇండియా సంస్థ ఆరోపించింది. ఈ నేపథ్యంలో 2022లో బాంబే హైకోర్టు కేసు దాఖలు చేసింది. ఆ 536 పాటలను ఓరియంటల్ రికార్డ్స్ ఎకో రికార్డింగ్ నుంచి తీసుకున్న సోనీ కంపెనీ చెప్పింది. అయితే ఆ మ్యూజిక్ వర్క్స్ విషయంలో కేసు దాఖలు చేసిన ఇళయరాజా.. పిటీషన్‌ను మద్రాసు హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరారు. సోనీ సంస్థ క్లెయిమ్ చేస్తున్న 536 పాటల్లో 310 పాటలపై మద్రాసు హైకోర్టులో కేసు విచారణ జరుగుతున్నట్లు ఇళయరాజా పేర్కొన్నారు. ఇళయరాజా కంపెనీ తరపున సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారణన్‌తో పాటు అడ్వకేట్ ఉత్సవ్ త్రివేది వాదిస్తున్నారు.**

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# అలెర్జీకి దగ్గు మందు సురక్షితమేనా?

అలెర్జీ లక్షణాల నుండి ఉపశమనం పొందడానికి తరచుగా దగ్గు మందును వాడుతుంటారు. కానీ ఇటీవల, దాని భద్రత ఆందోళనలు కల్గిస్తుంది. ప్రజలు రెండుసార్లు ఆలోచిస్తున్నందున, వారు సురక్షితమైన ప్రత్యామ్నాయాలను కూడా వెతుకుతున్నారు. జూలై 15 నాటి న్యూయార్క్ టైమ్స్ నివేదికలో, అలెర్జీ లక్షణాలకు ఉపయోగించే యాంటిహిస్టామైన్ అయిన దగ్గు మందు, ప్రధానంగా మెదడు ఆరోగ్యాన్ని ప్రభావితం చూపుతుందని, సురక్షితమైన ఎంపిక కాకపోవచ్చునని నిపుణులు వెల్లడిరచారు. ప్రతికూల దుష్ప్రభావాలు, దీర్ఘకాలిక న్యూరోడిజెనరేటివ్ వ్యాధి కరకం అని ఆందోళనలు ఉన్నాయి. దగ్గు మందు అనేది యాంటిహిస్టామైన్‌ల పాత తరగతికి చెందినదని నివేదిక పేర్కొంది. ఇది మెదడులోకి ప్రవేశించి, రక్తమెదడు అవరోధాన్ని దాటి మానసికంగా దెబ్బతీస్తుంది. ఇది ఉదాసీనతకు దారితీస్తుంది. పడిపోవడం, సంభావ్య చిత్తవైకల్యం వంటి ప్రమాదాన్ని పెంచుతుంది. అలెర్జీ సమయంలో శరీరంలో క్రిములతో పోరాడటానికి హిస్టామిన్ అనే రసాయనాన్ని విడుదల చేస్తాయని నివేదిక వివరించింది. కొన్నిసార్లు, వేరుశెనగ, దుమ్ము లేదా పుప్పొడి వంటి హానిచేయని వస్తువులు కూడా తుమ్ము లేదా దగ్గు



రావడానికి ప్రేరేపిస్తాయి. ఈ అతిగా స్పందించడాన్ని నిరోధించడంలో, అలెర్జీ లక్షణాలను తగ్గించడంలో యాంటిహిస్టామైన్‌లు సహాయపడతాయి. డైఫెన్‌హైడ్రామైన్‌తో కూడిన దగ్గు మందులు కూడా మిమ్మల్ని మగతగా మారుస్తాయి. ఈ భావన దాదాపుగా 'నాక్ అవుట్' లాంటిదని, ఇది మొత్తం మెదడు పనితీరును తాత్కాలికంగా దెబ్బతీస్తుంది. ఇది మీ నిద్రపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. ఇది దీర్ఘకాలిక హ్యాంగోవర్ ప్రభావనికి కారణం అవుతుంది. యూరోపియన్ యూనియన్ దగ్గు మందు వేసుకొని 'డ్రైవ్ చేయవద్దు' అని ప్రజలను హెచ్చరించింది. ఈ మందు వేసుకొంటే బ్రెయిన్ పనితీరుతో వాహన ప్రమాదాలు గరిగె అవకాశాలు ఉన్నాయి. పైలట్లు కూడా రెండు మూడు రోజుల క్రితం దగ్గు మందును తీసుకున్నప్పటికీ విమానం నడపడానికి అనుమతించబడలేదు. అలెర్జీ కోసం దగ్గు మందు వేసుకొంటే దుష్ప్రభావాలు ఎంత శాశ్వతంగా, ప్రమాదకరంగా ఉంటాయో యూరోపియన్ యూనియన్ చేసిన ఈ చర్య చూపిస్తుంది. ఇంటర్నల్ మెడిసిన్‌లో ప్రచురితమైన 2015 అధ్యయనం ప్రకారం, ఎసిటైల్‌కోలిన్‌బ్లాకింగ్ డ్రగ్‌ను దీర్ఘకాలికంగా ఉపయోగించడం వల్ల చిత్తవైకల్యం, అల్జీమర్స్ వచ్చే ప్రమాదం 54 నుంచి 63 శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది జ్ఞాపకశక్తి, దృష్టి, అభ్యాసానికి అవసరమైన మెదడు రసాయనమైన ఎసిటైల్‌కోలిన్‌పై ప్రభావం చూపుతుంది. ఈ అధ్యయనం మెదడు ఆరోగ్యంపై దగ్గు మందు వినియోగంతో శాశ్వత ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. ఇది అప్పుడప్పుడు వాడటం పర్వాలేదు. కానీ అలెర్జీల కోసం ఏదైనా యాంటిహిస్టామైన్‌లను కొనుగోలు చేసేటప్పుడు వైద్యుడిని సంప్రదించడం మంచిది. మీరు కలిసిన డాక్టర్ సూచించిన యాంటిహిస్టామైన్ దగ్గు మందులు మెదడులోకి అంతగా చొచ్చుకుపోవని, వాటితో చాలా తక్కువ దుష్ప్రభావాలు ఉన్నందున సురక్షితమైన ఎంపికగా మారుస్తాయని నివేదికలు చెబుతున్నాయి.



## ఈ పండు ఆడవాళ్లకు అమృతఫలం..!

డ్రాగన్ ఫ్రూట్ రుచికరమైనది మాత్రమే కాదు.. పోషకాల స్టోర్ హౌస్‌గా పిలుస్తారు. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా నిండివున్నాయి. మెగ్నీషియం, కాల్షియం, ఐరన్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్, ఖనిజాలు ఎక్కువగా సమృద్ధిగా ఉన్నాయి. విటమిన్ సి అధికంగా ఉండటం వల్ల ఈ పండు ఇమ్యూనిటీ పవర్‌ని పెంచుతుంది. అంతేకాకుండా.. బి1, బి2, బి3 విటమిన్లు కూడా మెండుగా ఉన్నాయి. తరచూ డ్రాగన్ ఫ్రూట్ తింటూ ఉంటే అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆడవాళ్లకు ఈ పండు వరంలాంటిది అని అంటున్నారు. డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మహిళల్లో వచ్చే అనేక సమస్యలను తగ్గిస్తాయి. మహిళలకు ఐరన్ చాలా అవసరం. నెలసరి సమయంలో రక్తస్రావం కారణంగా మహిళల్లో ఐరన్ లోపం వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో అధిక మొత్తంలో ఐరన్ ఉండటం వల్ల ఇది రక్తహీనతను నివారిస్తుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతుంది.డ్రాగన్ ఫ్రూట్‌లో మెగ్నీషియం, కాల్షియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు బలపడుతాయి. ముఖ్యంగా మహిళలు మెనోపాజ్ దశకు చేరుకున్నప్పుడు ఆస్టియోపోరోసిస్ వచ్చే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎముకలను ఆరోగ్యంగా ఉంచుకోవడంలో మెగ్నీషియం కీలక పాత్ర పోషిస్తుంది. డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది జీర్ణవ్యవస్థను సక్రమంగా ఉంచడంలో సహాయపడుతుంది. దీనివల్ల మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తగ్గుతాయి. పేగు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్‌లోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. రోగనిరోధక శక్తి బలంగా ఉంటే అంటువ్యాధులు వ్యాపించకుండా ఉంటాయి. డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే చర్మ సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా ఇవి చర్మాన్ని యవ్వనంగా, ఆరోగ్యంగా, కాంతివంతంగా ఉంచుతాయి. ఈ పండులో ఉండే విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. దీనివల్ల చర్మం స్థితిస్థాపకత పెరుగుతుంది. ఈ పండులో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వారికి మంచి ఎంపిక అంటున్నారు నిపుణులు. డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే ఫోలేట్.. గర్భిణీలకు అవసరమైన ముఖ్యమైన పోషకం. ఇది గర్భంలో ఉన్న శిశువు మెదడు, వెన్నుపాము అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ పండులో ఉండే ఐరన్ గర్భధారణ సమయంలో వచ్చే రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి మహిళలు డ్రాగన్ ఫ్రూట్ కచ్చితంగా తినండి. ఆరోగ్యంగా ఉండండి.

## వ్యాధులకు విరుగుడు గుమ్మడి గుంజలు..!



శరీరంలో సెరోటోనిన్, మెలటోనిన్ స్థాయి పెరిగినప్పుడు మీకు మంచి నిద్ర వస్తుంది. గుమ్మడికాయ గింజలు తినడం వల్ల ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం లభిస్తుంది. ఇది నిద్రకు అవసరమైన హార్మోన్లను పెంచుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. గుమ్మడికాయ గింజలు పోషకాలతో సమృద్ధిగా ఉంటాయి. వాటిని తీసుకోవడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. వాటిలో ఉండే ఫైబర్, ప్రోటీన్, ఖనిజాలు, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అనేక వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ప్రధానంగా జింక్, ఐరన్, ప్రోటీన్, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, విటమిన్ ఎ గుమ్మడికాయ గింజలలో ఉంటాయి. ఇటీవల న్యూఢిల్లీలోని నార్త్ ఈస్ట్ డిస్ట్రిక్ట్ జనరల్ ఫిజిషియన్, ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పియూష్ మిశ్రా ప్రకారం.. ఇందులో అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లు కనిపిస్తాయి. ఇవి మన కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తాయి. గుమ్మడికాయ గింజలను కాల్చిన లేదా వేయించకుండా తినవచ్చు. దీనిని స్నాక్‌గా ఉపయోగించవచ్చు. అలాగే రోజులో ఎప్పుడైనా తినవచ్చు. గుమ్మడికాయ గింజలను సలాడ్‌లో కలిపి తినడం వల్ల ఇది మరింత రుచికరంగా, ప్రయోజనకరంగా ఉంటుంది. గుమ్మడికాయ గింజలను స్మూతీలో వేసి తాగడం వల్ల దానిలోని ముఖ్యమైన పోషకాలు పెరుగుతాయి. ఓట్స్, గంజి మరియు పెరుగులో కలిపి కూడా తినవచ్చు. గుమ్మడికాయ గింజలను కూర లేదా సూప్‌లో కలిపి కూడా తినవచ్చు. గుమ్మడికాయ గింజలు తీసుకోవడం వల్ల శరీరంలోని క్యాన్సర్ కణాలను తొలగించవచ్చని అనేక ప్రయోగాలు చూపించాయి. ఇది మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌ను, పురుషులలో ప్రోస్టేట్ క్యాన్సర్‌ను నివారిస్తుంది. అధిక మొత్తంలో యాంటీఆక్సిడెంట్లు ఉండటం వల్ల, ఇది క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధిస్తుంది. మీ రోగనిరోధక వ్యవస్థను బలంగా చేసుకోండి ఇందులో అధిక మొత్తంలో జింక్ ఉండటం వల్ల ఇది మన రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. దీనిని తీసుకోవడం ద్వారా శరీరంలోని ఎంజైమ్‌లు మరింత చురుగ్గా మారతాయి. ఏదైనా ఇన్ఫెక్షన్‌తో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది మన జుట్టు, చర్మానికి ప్రయోజనకరంగా ఉంటుంది. దీనిని తీసుకుంటే గాయాలు త్వరగా మానడం ప్రారంభిస్తాయి. దీనితో పాటు ఉదయం గుమ్మడికాయ గింజల నీరు తాగడం వల్ల మీ జీర్ణక్రియ మెరుగుపడుతుంది.



## భోజనం తర్వాత యాలకులు తింటున్నారా..?

యాలకులు వీటినే ఇలాంచీలు అని కూడా అంటారు. ఇవి వంటకాలకు మంచి సువాసన, రుచినిచ్చే మసాలా దినుసులు. అంతేకాదు.. యాలకుల్లో అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న ఓ ఔషధ గుణాలు కూడా పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రోజూ కొద్ది మొతాదులో యాలకులు తీసుకోవడం వల్ల మన ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతున్నారు.. వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి బోలెడు లాభాలు కలుగుతాయని చెబుతున్నారు. భోజనం తరువాత యాలకులు తీసుకోవటం వల్ల శరీరంలో ఊహించని మార్పులు జరుగుతాయని చెబుతున్నారు. భోజనం తర్వాత యాలకులు తినటం వల్ల ఆరోగ్యానికి అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు తెలిపారు. యాలకులు తినటం వల్ల అజీర్తి, ఉబ్బరం, గ్యాస్ తగ్గుతాయి. యాలకులలో ఉండే ముఖ్యమైన నూనెలు అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. సహజంగా నోటిని శుభ్రపరుస్తాయి. యాలకులు నమలడం వల్ల నోట్లో బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధించి, దుర్వాసనను తగ్గిస్తుంది. శరీరం నుంచి టాక్సిన్స్ బయటకు పంపి, మూత్ర పిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. యాలకులు రక్తపోటును నియంత్రించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. యాలకులు నోటిలో బ్యాక్టీరియా పెరగకుండా నిరోధించి దుర్వాసనను తొలగిస్తాయి. టాక్సిన్లను బయటకు పంపి మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఒత్తిడిని తగ్గించి నిద్రకు సహాయపడతాయని నిపుణులు సూచించారు. మానసిక ఒత్తిడిని తగ్గించి ప్రశాంతమైన నిద్రకు దారితీస్తాయి. యాలకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి, వ్యాధుల నుంచి రక్షిస్తాయి. యాలకులు మెదడుకు రక్త ప్రసరణను పెంచి, జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. క్యాన్సర్?ను నివారించడంలో కూడా యాలకులు సమర్థవంతంగా పనిచేస్తాయని నిపుణులు అంటున్నారు. యాలకులలో ఉన్న యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని ఓ అధ్యయనంలో వెల్లడైంది. రాత్రి భోజనం తర్వాత యాలకులు నమలడం వల్ల జీర్ణక్రియ బలపడుతుంది. అలాగే వికారం, వాంతుల వంటి సమస్యల నివారణకు కూడా యాలకులను సహజ ఔషధంగా వాడతారు. యాలకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగానే కాకుండా, సౌందర్యపరంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు అంటున్నారు. ఇందులో ఉన్న విటమిన్లు, ఫైటో న్యూట్రియంట్లు, ఎసెన్షియల్ ఆయిల్స్ అనేవి జుట్టుని, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయని వివరిస్తున్నారు.

## వర్షా కాలంలో ఈ పండ్లు తిన్నారో కథ కంచికే..!


వర్షా కాలంలో జీర్ణక్రియ మందగిస్తుంది. వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. అందుకే వర్షా కాలంలో ఏ పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి? ఏవి తినకూడదు? అనే దానిపై స్పష్టత ఉండాలి. లేదంటే చిక్కుల్లో పడాల్సి వస్తుంది. ముఖ్యంగా వర్షా కాలంలో చాలా మంది రుచిగా ఉండే ఆహారాన్ని తినడానికి ఇష్టపడతారు. వర్షా కాలంలో చాలా మంది రుచిగా ఉండే ఆహారాన్ని తినడానికి ఇష్టపడతారు. కానీ వర్షా కాలంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే వర్షా కాలంలో తేమతో కూడిన గాలిలో, జీర్ణక్రియ కొంచెం నెమ్మదిస్తుంది. ఇన్ఫెక్షన్ ప్రమాదం కూడా పెరుగుతుంది. అందుకే ఈ సమయంలో ఏం తినాలి? ఏం తినకూడదు? అనే దానిపై క్లారిటీ ఉండాలి. ముఖ్యంగా పండ్ల విషయానికి వస్తే వర్షా కాలంలో కొన్నింటిని అస్సలు తినకూడదు. చాలా మందికి సీజన్ ఏదైనా అరటిపండ్లు, యాపిల్స్ తింటుంటారు. నిజానికి, రెండూ పోషకమైనవవే. అరటిపండ్లు తక్షణ శక్తిని అందిస్తాయి. కానీ ఆయుర్వేదం ప్రకారం వర్షా కాలంలో అరటిపండ్లు తినడం వల్ల కఫం వస్తుంది. దీనివల్ల జలుబు, దగ్గు, కడుపు సమస్యలు వస్తాయి. గ్యాస్, మలబద్ధకం, జీర్ణ సమస్యలు పెరుగుతాయి. అందుకే వర్షా కాలంలో అరటిపండ్లు తినకూడదు. వాటిని తినవలసి వస్తే,



పగటిపూట మాత్రమే తినాలి. యాపిల్స్ తేలికగా జీర్ణమయ్యే ఫైబర్‌తో నిండి ఉంటాయి. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. యాపిల్స్ శరీరాన్ని శుభ్రంగా, బలంగా ఉంచడంలో సహాయపడతాయి. యాపిల్స్ లోని ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. వీటిని తొక్కతో కలిపి తింటే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు ఆపిల్స్ ను అల్పాహారంగా, సాయంత్రం స్నాక్ గా తినడం మంచిది. లిచీ వర్షా కాలంలో తినడం ఆరోగ్యానికి మంచిది. లిచీ శరీరానికి తాజాదనాన్ని ఇస్తుంది. ఇది త్వరగా జీర్ణమవుతుంది. ముఖ్యంగా ఇది యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది. శరీరాన్ని వివిధ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. వర్షా కాలంలో దానిమ్మ మరో గొప్ప ఎంపిక. ఇది రక్త ప్రవాహాన్ని పెంచుతుంది. శరీరాన్ని బలపరుస్తుంది. ఇది శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. జీవక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. అలాగే ప్లం పండ్లు కూడా వర్షా కాలంలో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వర్షా కాలంలో బొప్పాయి తినడం కూడా మంచిదే. బొప్పాయిలో ఉండే పపైన్ ఎంజైమ్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. తేమతో కూడిన వాతావరణంలో జీర్ణక్రియను మెరుగుపరచడానికి ఇది చాలా ఉపయోగపడుతుంది.

## ఖాళీ కడుపుతో గ్లాసుడు లవంగం నీటిని తాగారంటే..!

రోజును తాజాదనంతో.. కొత్త శక్తితో.. ప్రారంభిస్తే రోజంతా ఎంతో ఉల్లాసంగా ఉంటుంది. అలా రోజును ప్రారంభించడానికి, శరీరం మనస్సు రెండిరటినీ చురుగ్గా, శక్తివంతం చేసే ఆహారాలను ఉదయం సమయంలో తీసుకోవాలి. అటువంటి ఆరోగ్యకరమైన పోషకాలు అందించడంలో లవంగాలు ముందు వరుసలో ఉంటాయి. రోజును తాజాదనంతో.. కొత్త శక్తితో.. ప్రారంభిస్తే రోజంతా ఎంతో ఉల్లాసంగా ఉంటుంది. అలా రోజును ప్రారంభించడానికి, శరీరం మనస్సు రెండిరటినీ చురుగ్గా, శక్తివంతం చేసే ఆహారాలను ఉదయం సమయంలో తీసుకోవాలి. అటువంటి ఆరోగ్యకరమైన పోషకాలు అందించడంలో లవంగాలు ముందు వరుసలో ఉంటాయి. లవంగాలు ప్రతి ఇంటి వంటగదిలో ఉంటాయి. లవంగాలు ఆహార రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఉపయోగపడతాయి. ముఖ్యంగా లవంగాలు నానబెట్టిన నీటిని తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలకు ఉపశమనం లభిస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో లవంగాలు నానబెట్టిన నీరు తాగడం జీర్ణవ్యవస్థకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు సంబంధించిన కార్యకలాపాలను



సక్రియం చేస్తుంది. తద్వారా జీర్ణ ప్రక్రియను సులభతరం చేయడంలో సహాయపడుతుంది. ఖాళీ కడుపుతో లవంగం నీరు తాగడం వల్ల అనేక జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలకు ఇది సహాయపడుతుంది. లవంగాలలోని సహజ యాంటీఆక్సిడెంట్లు శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో సహాయపడతాయి. ఇది కాలేయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రతి రాత్రి ఒక గ్లాసు నీటిలో ఏడు లవంగాలను వేసి నానబెట్టి మూతపెట్టాలి. ఉదయం ఆ లవంగాల నీటిని ఖాళీ కడుపుతో తాగాలి. కాలేయ సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఈ ఇంటి నివారణ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# టీమిండియా అద్భుత పోరాటం

- ఇంగ్లండ్‌తో నాలుగో టెస్టు డ్రా
- శతక్కొట్టిన గిల్, జడేజా, సుందర్
- రాహుల్ చేజారిన సెంచరీ
- భారత్ రెండో ఇన్నింగ్స్ 425/4



బౌలింగ్‌కు సహకరిస్తున్న పిచ్. దీనికి తోడు సున్నాకే రెండు వికెట్లు ఫట్. ఈనేపథ్యంలో టీమిండియా గెలుపు కాదు కదా.. కనీసం డ్రా కూడా అసాధ్యమేనేమో అనిపించింది. కానీ పోరాడితే పోయేదేముందనే కసితో బరిలోకి దిగిన టీమిండియా అబ్బురపరిచింది. కెప్టెన్ గిల్ తన అసాధారణ ఆటతీరుతో సిరీస్‌లో నాలుగో శతకం సాధించగా, రాహుల్ క్లాస్ ఇన్నింగ్స్ సెంచరీ సమీపంలో నిలిచింది. ఇక జడేజాసుందర్‌లు రెండు సెషన్ల పాటు నిలిచి అజేయ సెంచరీలతో ఓటమి నుంచి కాపాడారు. వీరి పోరాటంతో మ్యాచ్ గ్రేట్ ఎస్కేప్ రీతిలో చరిత్రాత్మక డ్రాగా ముగిసింది. దీంతో తమదే విజయమనే ధీమాలో ఉన్న ఇంగ్లండ్‌కు దిమ్మ తిరిగింది. ఈ అలుపెరుగని పోరాటంతో యువ కెప్టెన్ గిల్ ఆధ్వర్యంలోని నయా భారత్‌ను తక్కువ అంచనా వేయ రాదని ప్రత్యర్థి జట్లకు చాటి చెప్పింది. ఐదు టెస్టుల సిరీస్‌లో భారత జట్టు తమ ఆశలను సజీవంగా ఉంచుకుంది. బ్యాటర్ల అసామాన్య పోరాటంతో ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టెస్టును టీమిండియా డ్రాగా ముగించింది. దీంతో ఈనెల 31 నుంచి జరిగే ఐదో టెస్టులో నెగ్గి సిరీసను సమం చేయాలనుకుంటోంది. ప్రస్తుతం స్టోక్స్ సేన 21తో ఆధిక్యంలో ఉంది. చివరి రోజు ఆదివారం ఆటలో జడేజా (107 నాటౌట్), సుందర్ (101 నాటౌట్), కెప్టెన్ గిల్ (103) శతకాలతో హోరెత్తించారు. దాదాపు రోజంతా బ్యాటింగ్ సాగించిన భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 143 ఓవర్లలో 425/4 స్కోరుతో నిలిచింది. రాహుల్ (90) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వోక్స్‌కు రెండు వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా స్టోక్స్ నిలిచాడు. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 358, ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 669 పరుగులు చేశాయి.

గిల్ శతక పోరాటం : 174/2 ఓవర్‌నైట్ స్కోరుతో చివరి రోజు భారత్ రెండో ఇన్నింగ్స్ ఆరంభించింది. శనివారం క్రీజులో పాతుకుపోయి డ్రాపై ఆశలు రేపిన కెప్టెన్ గిల్, రాహుల్ ఏమేరకు పోరాడతారనే ఆసక్తి అంతటా వ్యక్తమైంది. అయితే తన క్లాస్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్న రాహుల్ సెంచరీకి మరో 10 రన్స్ దూరంలోనే ఆగాడు. ఆట ఆరంభమైన కాసేపటికే అతడిని స్టోక్స్ ఎల్బీగా పెవిలియన్‌కు చేర్చాడు. దీంతో మూడో వికెట్‌కు 421 బంతుల్లో 188 పరుగుల భారీ భాగస్వామ్యానికి తెర పడిరది. ఇక స్టోక్స్ తర్వాతి ఓవర్‌లో బంతి గిల్ కుడిచేతి బొటన వేలికి తాకి పైకి లేచి హెల్మెట్‌ను సైతం తాకడంతో బాధతో విలవిల్లాడాడు. ఫిజియో వచ్చి పరిశీలించాక బ్యాటింగ్ సాగించాడు. నాలుగో రోజు బౌలింగ్‌కు దూరంగా ఉన్న స్టోక్స్ ఆదివారం మాత్రం భుజం నొప్పితోనే వరుసగా ఎనిమిది ఓవర్ల స్పెల్ వేసి బౌన్స్‌తో ఇబ్బందిపెట్టాడు. 90 పరుగులకు చేరాక నిదానం కనబర్చిన గిల్ మరో 10 రన్స్ కోసం 36 బంతులాడి శతకం పూర్తి చేసుకున్నాడు. కానీ అప్పటికే కొత్త బంతి తీసుకున్న ఇంగ్లండ్ ఫలితం సాధించింది. సెషన్ ముగియడానికి రెండు ఓవర్ల ముందు గిల్‌ను ఆర్చర్ అవుట్ చేశాడు. తర్వాతి బంతికే జడేజా ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో రూట్ వదిలేశాడు. తొలి సెషన్‌లో కేవలం 49 పరుగులే రావడం గమనార్హం.

జడ్డూసుందర్ శతక భాగస్వామ్యం : 88 పరుగులు వెనుకబడిన దశలో రెండో సెషన్‌ను ఆరంభించిన భారత్‌కు జడేజాసుందర్ అద్భుత భాగస్వామ్యంతో అండగా నిలిచారు. బౌలర్లను మార్చినా.. క్రీజుకు నలువైపులా ఫీల్డర్లను మోహరించినా... ఇంగ్లండ్ ఈ జోడీని విడదీయలేకపోయింది. పట్టు వదలకుండా ఒక్కో బంతిని జాగ్రత్తగా ఆడేస్తూ ప్రత్యర్థి బౌలర్లను విసిగించారు. స్పిన్నర్ డాసన్ కూడా ఈ ఇద్దరు లెఫ్ట్ హ్యాండర్లను ఇబ్బంది పెట్టలేకపోయాడు. స్టోక్స్ ఓవర్‌లో 6,4తో సుందర్ హాఫ్ సెంచరీ పూర్తి చేయగా.. అదే ఓవర్‌లో మరో ఫోర్‌తో జడేజా సైతం ఈ ఫీట్ అందుకున్నాడు. సెషన్ ముగిసేసరికి ఐదో వికెట్‌కు అజేయంగా వంద పరుగుల భాగస్వామ్యం పూర్తి చేయడమే కాకుండా.. జట్టుకు 11 పరుగుల ఆధిక్యాన్ని అందించారు. దీంతో డ్రాపై అంచనాలు మరింత పెరిగాయి. ఆఖరి సెషన్‌లోనూ పరిస్థితి మారలేదు. బంతి కూడా పాతబడడంతో వీరి బ్యాటింగ్‌కు ఎలాంటి ఇబ్బంది ఎదురు కాలేదు.

**స్కోరుబోర్డు**

భారత్ తొలి ఇన్నింగ్స్: 358
ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 669
భారత్ రెండో ఇన్నింగ్స్ : జైస్వాల్ (సి) రూట్ (బి) వోక్స్ 0, రాహుల్ (ఎల్బీ) స్టోక్స్ 90, సుదర్శన్ (సి) బ్రూక్ (బి) వోక్స్ 0, గిల్ (సి) స్మిత్ (బి) ఆర్చర్ 103, సుందర్ (నాటౌట్) 101, జడేజా (నాటౌట్) 107, ఎక్స్‌ట్రాలు: 24బీ మొత్తం: 143 ఓవర్లలో 425/4బీ వికెట్ల పతనం: 10, 20, 3188, 4222. బౌలింగ్: వోక్స్ 234672, ఆర్చర్ 233781, కార్స్ 173440, డాసన్ 4711950, రూట్ 192 680, స్టోక్స్ 112331, బ్రూక్ 30240.

ఓ టెస్టు సిరీసలో ఎక్కువ శతకాలు (4) బాదిన కెప్టెన్‌గా బ్రాడ్‌మన్, గవాస్కర్ సరసన నిలిచిన గిల్. అయితే తొలిసారి కెప్టెన్‌గా బరిలోకి దిగి ఇన్ని సెంచరీలు సాధించిన రికార్డు మాత్రం గిల్‌దే. ఇక భారత్ తరఫున ఓ సిరీసలో నాలుగు సెంచరీలు సాధించి గవాస్కర్, విరాట్‌లతో సమంగా నిలిచాడు.

మూడు లేదా నాలుగో ఇన్నింగ్స్‌లో మూడు శతకాలు నమోదు కావడం భారత్‌కిదే తొలిసారి. అలాగే ఓ టెస్టు సిరీసలో నలుగురు భారత బ్యాటర్లు (గిల్, పంత్, రాహుల్, జడేజా) 400o పరుగులు సాధించడం కూడా ఇదే మొదటిసారి.

కెప్టెన్‌గా తొలి సిరీసలోనే ఎక్కువ పరుగులు (722) చేసిన రెండో బ్యాటర్‌గా గిల్. డాన్ బ్రాడ్‌మన్ (810) తొలి స్థానంలో ఉన్నాడు. అలాగే భారత్ తరఫున ఈ ఫీట్ సాధించిన రెండో బ్యాటర్ అయ్యాడు. గవాస్కర్ (774, 732) ముందున్నాడు. టెస్టు సిరీసల్లో ఎక్కువ సార్లు (7) 350o స్కోర్లు సాధించిన జట్టుగా భారత్.

## సెప్టెంబరు 9 నుంచి ఆసియా కప్ టోర్నీ వేదిక యూఏఈ

- 14, 21న ఇండో-పాక్ మ్యాచ్‌లు
- గ్రూప్ ఎ: భారత్, పాకిస్థాన్, ఒమన్, యూఏఈ.
- గ్రూప్ బి: శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్థాన్, హాంకాంగ్.



పురుషుల ఆసియా కప్ టీ20 టోర్నమెంట్ సెప్టెంబరు 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. ఈ విషయాన్ని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మన్ మొహిసిన్ నక్వీ శనివారం వెల్లడిరచాడు. ప్రధాన ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ జట్లు ఒకే గ్రూపు నుంచి తలపడనున్నాయి. ఈ రెండు జట్ల మధ్య సెప్టెంబరు 14న దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో మ్యాచ్ జరగనుంది. ఆపై సూపర్ ఫోర్‌లో భాగంగా సెప్టెంబరు 21న భారత్‌పాక్ మరోసారి ఢీకొంటాయి. ఇక..రెండు జట్లు కనుక ఫైనల్‌కు చేరితే ముచ్చటగా మూడోసారి తలపడతాయి. ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విడదీశారు. ప్రతి గ్రూపులో తొలి రెండు స్థానాలలో నిలిచిన జట్లు సూపర్‌4కి చేరతాయి. సూపర్‌4లో ప్రతి జట్టు మిగిలిన మూడు జట్లతో తలపడుతుంది. సూపర్‌4 నుంచి రెండు జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. సెప్టెంబరు 10న యూఏఈతో జరిగే మ్యాచ్‌తో టోర్నీని టీమిండియా ఆరంభిస్తుంది. 19న ఒమన్‌తో తలపడుతుంది. భారత్ మ్యాచ్‌లన్నీ దుబాయ్‌లో జరిగే అవకాశముంది.w

## అంకితకు రజతం.. భారత్‌కు 12 పతకాలు


జర్మనీలోని ఎస్సెన్ నగరంలో ఆదివారం ముగిసిన ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలను భారత్ మొత్తం 12 పతకాల (255)తో ముగించింది. చివరి రోజు..మహిళల మూడువేల మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో అంకిత ధ్యానీ రజతం సాధించింది. ఇక, పురుషుల 4గీ100 మీ. రిలేలో, మహిళల 20 కి.మీ. రేస్‌వాక్ టీమ్ ఈవెంట్‌లో మనోళ్లు కాంస్యాలు నెగ్గారు. ఆఖరి రోజు పలువురు భారత అథ్లెట్లు ట్రాక్ విభాగాలలో తలపడినా..కేవలం రెండు పతకాలే లభించాయి. 23 ఏళ్ల అంకిత తొమ్మిది నిమిషాల 31.99 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయంతో రేస్‌ను పూర్తి చేసి రజతం దక్కించుకుంది. ఫిన్లాండ్, జర్మనీ అథ్లెట్లు స్వర్ణ, కాంస్య పతకాలు సొంతం చేసుకున్నారు. లాలూ ప్రసాద్, అనిమేష్ కుజుర్, మణికంఠ, మృత్యుంజయరాంతో కూడిన జట్టు 4గీ100 మీ. రిలేను 38.89 సెకన్లతో పూర్తి చేసి కాంస్యం చేజిక్కించుకుంది. దక్షిణకొరియా స్వర్ణం, దక్షిణాఫ్రికా కాంస్య పతకం నెగ్గాయి. మునిత, మాన్సీ, సెజాల్‌తో కూడిన భారత త్రయం మహిళల 20 కి.మీ. టీమ్ రేస్‌వాక్‌లో (4:56:06) కాంస్యం గెలుపొందింది. చైనా స్వర్ణం, ఆస్ట్రేలియా రజతం అందుకున్నాయి.



## తల్లిదండ్రులు, గర్ల్‌ఫ్రెండ్‌తో విలువైన సమయాన్ని గడుపుతున్నా..

**విజయ్ దేవరకొండ కామెంట్స్**

రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ జులై 31న కింగ్‌డమ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం తప్పక విజయం సాధిస్తుందనే కాన్ఫిడెంట్‌తో ఉన్నాడు. అయితే రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్ స్పీడ్ పెంచారు. విజయ్ దేవరకొండ కూడా పలు ఇంటర్వ్యూలలో పాల్గొంటూ తన సినిమా విషయాలతో పాటు వ్యక్తిగత జీవితం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను ఒక రిలేషన్‌షిప్‌లో ఉన్నానని స్పష్టం చేసి అందరికి షాక్ ఇచ్చారు. గతంలో వ్యక్తిగత జీవితం గురించి ఎప్పుడు స్పందించని విజయ్, ఈసారి మాత్రం తల్లిదండ్రులు, గర్ల్‌ఫ్రెండ్‌తో కలిసి విలువైన సమయం గడుపుతున్నానని తెలిపారు. ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. విజయ్ ప్రస్తావించిన గర్ల్‌ఫ్రెండ్ ఎవరో చెప్పకపోయినా, నెటిజన్స్, ఫ్యాన్స్ మాత్రం ఆమె రష్మిక మందన్నే అని అనుకుంటున్నారు. గతంలో ఎన్నో సార్లు వారిద్దరి మధ్య రిలేషన్‌షిప్ ఉందని వార్తలు వచ్చాయి. అయితే, వీరిద్దరూ ఎప్పుడూ దాన్ని అంగీకరించలేదు. ఇటీవల వారు ఒకే కారులో వెళ్లడం, వార్షిక వేడుకల్లో కలిసి కనిపించడం తో, ఈ వార్తలకు బలం చేకూరినట్టు అయింది. ఇటీవల ఇంటర్వ్యూలో విజయ్ మాట్లాడుతూ, "35 ఏళ్ల వయసులో నేను జీవితం గురించి స్పష్టంగా ఆలోచిస్తున్నా" అని చెప్పుకొచ్చాడు. దీంతో పెళ్లి గురించి ఆయన మైండ్ సెట్టైపోయినట్టు అర్థం చేసుకుంటున్నారు అభిమానులు. అయితే ఇప్పుడు పెళ్లికి "విజయ్ సిద్ధంగా ఉన్నాడు, మరి రష్మికేనా డిలే చేస్తుందా..?" అనే చర్చ మొదలైంది. ఇక రష్మిక మందన్న విషయానికొస్తే, ప్రస్తుతం ఆమె పాన్ ఇండియా సినిమాలతో బిజీగా ఉంది. భారీ లైన్‌అప్ ఉంది . తెలుగులో, హిందీలో, తమిళం లో వరుసగా ప్రాజెక్టులు చేస్తుంది. ఇటీవలే ఒక బిజినెస్ స్టార్ట్ చేసిన ఆమె, అదే పనిలో బిజీగా ఉంది. దీంతో ఇప్పట్లో పెళ్లికి ఓకే చెప్పే పరిస్థితి లేదు అన్న అభిప్రాయం నెటిజన్లు వ్యక్తం చేస్తున్నారు. ఈ జంటను తెరపైనే కాకుండా నిజ జీవితంలో కూడా కలిసి చూడాలనుకునే ఫ్యాన్స్ మాత్రం "వెయిటింగ్ మోడ్" లోనే ఉన్నారు.మరి ఈ జంట ఆ శుభవార్త ఎప్పుడు చెబుతుందా అని ఆసక్తిగా గమనిస్తున్నారు.





## మళ్లీ మెగాఫోన్ పడుతున్న పోసాని కృష్ణమురళి

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో రచయితగా, నటుడిగా, దర్శకుడిగా, నిర్మాతగా తనదైన ముద్ర వేసిన పోసాని కృష్ణమురళి చాలా రోజుల తర్వాత మరోసారి దర్శకుడిగా మెగాఫోన్ పట్టుకోబోతున్నారు. గతంలో 'ఆపరేషన్ దుర్యోధన' శ్రావణమాసం, రాజవారి చేపల చేరువు, వంటి శక్తివంతమైన చిత్రాలకి దర్శకత్వం వహించి విమర్శకుల ప్రశంసలు అందుకున్న పోసాని, ఇప్పుడు తన కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, పోసాని కృష్ణమురళి దర్శకత్వం వహించబోయే ఈ కొత్త చిత్రానికి 'అరుణారెడ్డి' లేదా 'ఆపరేషన్ అరుణారెడ్డి' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. పోసాని గతంలో దర్శకత్వం వహించిన చిత్రాలు వాణిజ్యపరంగా విజయాలు సాధించడమే కాకుండా, విమర్శకుల నుంచి కూడా మంచి ఆదరణ పొందాయి. ముఖ్యంగా, 2007లో విడుదలైన 'ఆపరేషన్ దుర్యోధన' సినిమా రాజకీయ నేపథ్యంలో సామాజిక సమస్యలను చర్చించి, ప్రేక్షకులతో పాటు విమర్శకులను కూడా ఆలోచింపజేసింది. పోసాని కొత్త ప్రాజెక్ట్‌పై పరిశ్రమలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా 'ఒ సేయ్ రాములమ్మ' తరహాలోనే ఉంటుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ చిత్రంలో పోసాని కృష్ణమురళి హీరోగా, విలన్‌గా ద్విపాత్రాభినయం చేయనున్నారని తెలుస్తోంది. పోసాని మార్క్, సామాజిక సమస్యలతో కూడిన శక్తివంతమైన కథాంశంతో ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందని టాక్. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.




## నా పర్సనల్ లైఫ్‌ని అందుకే సీక్రెట్‌గా ఉంచుతున్నా : లోకేష్ కనగరాజ్



తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తన అప్‌కమింగ్ 'కూలీ' సినిమా ప్రమోషన్లలో భాగంగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో, సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. సోషల్ మీడియాలో పెరుగుతున్న ద్వేషం (హేట్), అభిమానుల గొడవల కారణంగా తాను తన వ్యక్తిగత జీవితాన్ని గోప్యంగా ఉంచుతున్నానని లోకేష్ వెల్లడిరచారు. ఒక ఇంటర్వ్యూలో లోకేష్ మాట్లాడుతూ.. నేను నా పర్సనల్ లైఫ్‌ని సోషల్ మీడియాలో ఉన్న నెగెటివిటీ, హేట్ కారణంగా ప్రైవేట్‌గా ఉంచుతున్నాను. ఒకసారి నేను నిద్రలో ఉండగా పొరపాటున ట్విట్టర్‌లో ఒక ఫ్యాన్ వార్ పోస్ట్‌ను లైక్ చేశాను. వెంటనే నాకు చాలా వైపుల నుండి కాల్స్ వచ్చాయి. దాంతో ఆ పోస్ట్‌ను వెంటనే అన్‌లైక్ చేయాల్సి వచ్చింది. ఆ సంఘటన జరిగినప్పటి నుంచి, నా ట్విట్టర్ అకౌంట్‌ను నా మేనేజర్ మాత్రమే ఆపరేట్ చేస్తున్నారని.. ఇది జరిగిన తర్వాత నా పర్సనల్ లైఫ్‌ని సోషల్ మీడియాలో ఎక్స్‌పోజ్ చేయవద్దని నిర్ణయించుకున్నట్లు లోకేష్ చెప్పుకోచ్చాడు. లోకేష్ చేసిన వ్యాఖ్యలు సెలబ్రిటీలు సోషల్ మీడియాలో ఎదుర్కొంటున్న తీవ్రమైన ఒత్తిడిని, అభిమానుల మధ్య జరిగే అనవసరమైన గొడవల వల్ల ఎదురయ్యే ఇబ్బందులను స్పష్టం చేస్తున్నాయి.

## పెద్ది షూటింగ్‌కి బ్రేక్ ఇచ్చారు..!

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో, 'ఉప్పెన' ఫేమ్ సానా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'పెద్ది'. 'గేమ్ ఛేంజర్' చిత్రంతో నిరాశ చెందిన అభిమానులు ఇప్పుడు ఈ కొత్త సినిమాపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. 'రంగస్థలం' తరహాలో మాస్, రా లుక్‌లో చెర్రీ కనిపించడంతో పాటు ఫస్ట్ లుక్, గ్లింప్స్‌తో సినిమాపై క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ముఖ్యంగా రామ్‌చరణ్ కొట్టిన క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది.ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ రామ్‌చరణ్‌కు జోడిగా నటిస్తోంది. ఇది రామ్ చరణ్‌తో చేస్తున్న తొలి తెలుగు సినిమా కావడంతో , ఈ కాంబోపై మంచి హైప్ ఏర్పడిరది. తెరవెనుక బుచ్చిబాబు జెట్ స్పీడ్‌తో పని చేస్తున్నారు. ఇప్పటి వరకు సినిమాకు సంబంధించి 50 శాతం పైగా షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం హైదరాబాద్ శివారులో వేసిన భారీ సెట్‌లో యాక్షన్ సీన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో చరణ్, జాన్వీ ఇద్దరూ పాల్గొంటున్నారు. షూటింగ్ బ్రేక్ సమయంలో, బుచ్చిబాబు%%జాన్వీ కలిసి హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో 'హరిహర వీరమల్లు' సినిమా వీక్షించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే అనూహ్యంగా తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా షూటింగ్ తాత్కాలికంగా నిలిచిపోయింది. యాక్షన్ ఎపిసోడ్ పూర్తిగా ఔట్‌డోర్‌లో చేస్తుండడంతో వాతావరణం సహకరించకపోవడం వలన బ్రేక్ ఇవ్వాల్సి వచ్చింది. వర్షాలు తగ్గిన వెంటనే మళ్లీ షూటింగ్‌ను పునఃప్రారంభించనున్నట్లు సమాచారం.



## రష్మిక.. నెవర్ బిఫోర్ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ స్టార్ట్

రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో పాన్ ఇండియా యాక్షన్ ఎంటర్టైనర్ 'మైసా' ఘనంగా ప్రారంభమైంది. గోండు తెగ నేపథ్యంతో ఈ సినిమా రూపొందనుంది.

భారీ బడ్జెట్ చిత్రాలతో బాలీవుడ్, టాలీవుడ్‌లలో వరుస సక్సెస్‌లు సాధిస్తున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్నా లీడ్ రోల్‌లో కొత్త తెలుగు చిత్రం 'మైసా' ఆదివారం ఉదయం పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. ఈ సినిమాను నిర్మిస్తోంది. 'సీతారామం', 'ఫౌజీ' చిత్రాలకు అసోసియేట్‌గా పనిచేసిన హను రాఘవపూడి శిష్యుడు రవీంద్ర పుల్లె ఈ సినిమాతో దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నారు. ఇది ఔట్ అండ్ అవుట్ హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్గా తెరకెక్కనుంది. తెలంగాణలోని అదిలాబాద్ జిల్లాలో అధికంగా నివసించే ప్రముఖ ఆదివాసి జాతి గోండు తెగ నేపథ్యంలో ఈ సినిమా రూపొందనుంది. భయమెరగని ఓ వీరనారి పాత్రలో రష్మిక కనిపించనుంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ ఫోటోలు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ క్రియేట్ చేశాయి. రష్మిక లుక్ పోస్టర్‌లో స్టన్నింగ్‌గా ఉండటం విశేషం. ఈ సినిమాను మేకర్స్ తెలుగు తో పాటు పాన్ ఇండియాగా రూపొందిస్తున్నారు. 'కల్కి' వంటి భారీ చిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ చేసిన ఆండీ లాంగ్ ఈ ప్రాజెక్ట్‌లో పని చేస్తున్నారు. అలాగే, 'సూర్య రేట్రో' సినిమాకు కెమెరామెన్‌గా పనిచేసిన శ్రేయాస్ పి కృష్ణ ఈ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టనున్నారు. ఆదివారం ఉదయం జరిగిన పూజా కార్యక్రమానికి హను రాఘవపూడి, దగ్గుబాటి సురేశ్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేశ్ బాబు మొదటి షాట్‌కు క్లాప్ కొట్టగా, విజయ్ దేవరకొండ తదుపరి చిత్రం 'రౌడీ జనార్ధన్' దర్శకుడు రవి కిరణ్ కోలా కెమెరా స్విచ్ ఆన్ చేశారు. తొలి షాట్‌కు హను రాఘవపూడి దర్శకత్వం వహించారు. రేపటి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అనంతరం రష్మిక అక్కడికి వచ్చిన గోండు జాతి మహిళలతో కలిసి సాంప్రదాయ నృత్యం కూడా చేశారు.



ఇటీవలే 'ఛావా', 'కుబేర' చిత్రాలతో భారీ విజయాలను సాధించిన రష్మిక, తెలుగులో 'అందాల రాక్షసి' ఫేమ్ హీరో మరియు జాతీయ అవార్డు పొందిన 'చిలసౌ' దర్శకుడు రాహుల్ రవీంద్రన్ డైరెక్షన్‌లో 'ది గర్ల్‌ఫ్రెండ్' అనే లేడీ ఓరియంటెడ్ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాను అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ నిర్మిస్తోంది. త్వరలోనే ఈ చిత్రం థియేటర్లకు రానుంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in